ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 4 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 301 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## చెట్టు కింద విద్యార్థులతో మోదీ ముచ్చట్లు..



# రైల్వే బడ్జెట్‌లో తెలంగాణకు భారీ కేటాయింపులు..




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 (అక్షరం న్యూస్)**

రైల్వే బడ్జెట్‌లో ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు భారీగా కేటాయింపులు జరిపినట్లు మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో రైల్వే బడ్జెట్ కేటాయింపులపై ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్ కు రూ.9,417 కోట్ల విలువైన ప్రాజెక్టులను కేటాయించినట్లు అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. అలాగే తెలంగాణకు 5,337 కోట్ల రూపాయల బడ్జెట్ ను కేటాయించామని చెప్పారు.తెలంగాణలోని కాజీపేటలో రైల్వే ఉత్పత్తి యూనిట్‌ను ఏర్పాటు చేస్తామన్న ఆయన%‰% ఇప్పటి వరకు తెలంగాణకు 41,677 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. కాజీపేట ప్రొడక్షన్ యూనిట్ తో పాటు.. కొత్త రైల్వే ప్రాజెక్టులు ఉన్నాయని వివరించారు. రాష్ట్రంలో 1,326 కిలోమీటర్ల మేర కవచ్ ప్రాజెక్ట్ రానుందని.. ఇది 6 నుంచి




# పంతానికిపోతే ఇరు రాష్ట్రాలకూ నష్టమే

**విభజన సమస్యలపై మొండి పట్టుదల వద్దు**
**సామరస్యంగా పరిష్కరించుకోండి**
**తెలుగు రాష్ట్రాల సీఎసలకు తేల్చి చెప్పిన కేంద్ర హోంశాఖ**








**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 (అక్షరం న్యూస్)**

పెండింగ్‌లో ఉన్న విభజన సమస్యలను పరిష్కరించుకునే క్రమంలో ఇరువురూ మొండి పట్టుదలతో వ్యవహరించవద్దని రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు కేంద్ర హోంశాఖ తేల్చిచెప్పింది. ఆస్తులు, ఇతర అంశాలపై పంతానికి పోతే ఇరువురికీ నష్టమేనని తెలిపింది. న్యాయస్థానాలను ఆశ్రయిస్తే పరిస్థితులు మరింత జఠిలంగా మారి సమస్యల పరిష్కారానికి ఏళ్ల కొద్దీ సమయం పడుతుందని హెచ్చరించింది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య రాష్ట్ర విభజనకు సంబంధించి పరిష్కృతం కాని అనేక సమస్యలు ఉన్నాయి. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు గడిచినప్పటికీ కొన్ని ముఖ్యమైన సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదు. ఈ క్రమంలో సోమవారం, కేంద్ర హోం కార్యదర్శి

## నల్గొండ - ఖమ్మం - వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల



**నల్గొండ, ఫిబ్రవరి 3 (అక్షరం న్యూస్)**

నల్గొండ - ఖమ్మం - వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సోమవారం నోటిఫికేషన్ విడుదలైంది. నల్గొండ కలెక్టరేట్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి నామినేషన్లను స్వీకరించనున్నారు. ఈ నెల 3 నుంచి 10వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. ఈనెల 8, 9 తేదీలలో ప్రభుత్వ సెలవు దినాలు ఉండటంతో ఈనెల 11న నామినేషన్ల పరిశీలించనున్నారు. 13న నామినేషన్ల ఉపసంహరణనకు చివరి గడువు.

## గ్రూప్-1 అభ్యర్థులకు గుడ్ న్యూస్



# విద్యా వ్యవస్థపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**సిద్దిపేట ఫిబ్రవరి 3 (అక్షరం న్యూస్):**

తెలంగాణలో విద్యా వ్యవస్థపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయంయ తీసుకుంది. ప్రభుత్వ పక్షాన విద్యవ్యవస్థను మెరుగుపరచడానికి ప్రతి ఒక్కరికీ విద్యా అందటానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదర్శ ఇందిరమ్మ పాఠశాలలు, నూతన నియామకాలు మౌలిక సదుపాయాలు అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. వసంత పంచమినీ పురస్కరించుకొని ఇవాళ(సోమవారం) వర్గల్ మండల కేంద్రంలోనీ



## ఎస్సీ వర్గీకరణపై సబ్ కమిటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 3 (అక్షరం న్యూస్):**

ఎస్సీ వర్గీకరణ పై సోమవారం కేబినెట్ సబ్ కమిటీ ఏకసభ్య కమిషన్ కీలక సమావేశం నిర్వహించనుంది. ఈరోజు మధ్యాహ్నం రెండు గంటలకు సచివాలయంలో సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో భేటీ జరగనుంది. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ అమలుపై ఏకసభ్య కమిషన్ సబ్ కమిటీకి నివేదికను ఇవ్వనుంది. ఆగస్టు1, 2024న సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. దీంతో ఎస్సీ వర్గీకరణ అమలు అధ్యయనం కోసం తెలంగాణ సర్కార్ కేబినెట్ సబ్ కమిటీని నియమించింది.



## గులాబీ బాస్‌కు నోటీసులు..



**హైదరాబాద్, ఫిబ్రవరి 3 (అక్షరం న్యూస్):**

బీఆర్ఎస్ బాస్, మాజీ సీఎం కేసీఆర్‌కు లీగల్ నోటీసులు అందాయి. ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్.. అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకపోవడంపై ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ ఇన్ తెలంగాణ లీగల్ నోటీసులు పంపింది. శాసనసభలో అపోజిషన్ లీడర్‌గా తన కర్తవ్యాన్ని నిర్వర్తించని కేసీఆర్‌కు సభ్యునిగా



## మరో ఏడుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేలకు సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 (అక్షరం న్యూస్)**

పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు నోటీసు ఇచ్చింది. ఏడుగురు ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సుప్రీంకోర్టు పిటిషన్ దాఖలు చేశారు

## గ్రూప్–1 అభ్యర్థులకు
# గుడ్ న్యూస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 3 (అక్షరం న్యూస్):**
గ్రూప్–1 ఫలితాల విడుదలకు లైన్ క్లియర్ అయ్యింది. గ్రూప్–1పై దాఖలైన రెండు పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. వివిధ రకాల అభ్యంతరాలతో అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నేడు(సోమవారం) విచారణ చేపట్టిన ధర్మాసనం వాటిని కొట్టివేసింది. దీంతో ఫలితాల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు అయ్యింది. గతంలో గ్రూప్–1 నియామకాలకు సంబంధించి పలువురు అభ్యర్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అయితే వారి పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ అభ్యర్థులు దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

కాగా, తెలంగాణ ప్రభుత్వ వాదనలతో ఏకీభవించిన సుప్రీంకోర్టు.. పిటిషన్లను కొట్టివేస్తూ తీర్పు వెల్లడించింది. కేసుల అడ్డంకులు తొలగిపోవడంతో టీజీపీఎస్సీ త్వరలో గ్రూప్–1 ఫలితాలు విడుదల చేయనుంది. కాగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 11 సంవత్సరాల తర్వాత మొట్టమొదటి గ్రూప్–1 నియామకాలు ఇవే కావడం విశేషం.

కాగా, తెలంగాణలో గ్రూపు–1 మెయిన్ పరీక్షలు అక్టోబర్ 21 నుంచి 27 వరకూ జరిగిన సంగతి తెలిసిందే. మొత్తం 563 పోస్టులకు గానూ 31,403 (క్రీడల కోటా కలిసి) మంది అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలకు అర్హత సాధించారు. అయితే జీవో 29ను రద్దు చేయాలని, గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేయాలని పలువురు అభ్యర్థులు చేపట్టిన ఆందోళనలు తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీశాయి. రాజకీయ పార్టీలు సైతం వారికి మద్దతు తెలపడంతో ఆందోళనలు తీవ్రతరం అయ్యాయి. హైదరాబాద్ నగరంలో లాఠీ ఛార్జ్ సైతం జరిగింది. పెద్దఎత్తున నిరసన తెలిపిన అభ్యర్థులు ఈ అంశంపై హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ వారికి ఎదురుదెబ్బ తగలడంతో సుప్రీంకోర్టుకు వెళ్లారు. పరీక్షలు మొదలైన రోజే కేసు విచారణకు రావడంతో పరీక్షలు నిలిపివేసేందుకు కోర్టు అనుమతి ఇవ్వలేదు. దీంతో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. అయితే నేడు విచారణ చేపట్టిన ధర్మాసనం అభ్యర్థుల పిటిషన్లు కొట్టివేసింది.

# చెట్టు కింద విద్యార్థులతో మోదీ ముచ్చట్లు..

### పిల్లల భవిష్యత్తును ఆప్ నాశనం చేస్తోందన్న ప్రధాని

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 (అక్షరం న్యూస్)**
చెట్టు కింద విద్యార్థులతో మోదీ ముచ్చట్లు.. పిల్లల భవిష్యత్తును ఆప్ నాశనం చేస్తోందన్న ప్రధాని
న్యూఢిల్లీ: విద్యార్థుల భవిష్యత్తు కంటే సొంత ప్రతిష్టను పెంచుకునేందుకే ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ (%ఛీఱతీవఅఏఱ వీశీఎఱ%) ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తును ఆప్ నాశనం చేస్తోందని అన్నారు. ఢిల్లీ విద్యార్థులతో మోదీ సోమవారంనాడు ముఖాముఖీ సంభాషించారు. ఆప్ విద్యా విధానంపై విమర్శలు గుప్పించారు.

"తొమ్మిదవ తరగతి దాటి చదివేందుకు ఢిల్లీ పాఠశాలల్లో విద్యార్థులను వాళ్లు (ఆప్ ప్రభుత్వం) అనుమతించడం లేదని విన్నాను. పాస్ గ్యారెంటీ అనుకున్న వాళ్లనే పైతరగతులకు పంపిస్తున్నారని తెలిసింది. సరైన రిజల్ట్స్ రాకపోతే ప్రభుత్వం పరువు పోతుందని వారు భావిస్తున్నారు. ఇది విద్యావ్యవస్థలో నిజాయితీ లోపించడమే అవుతుంది" అని విద్యార్థులతో ప్రధాని అన్నారు. 9,11 తరగతుల్లో ఫెయిలవుతున్న విద్యార్థుల సంఖ్య అధికంగా ఉందంటూ గతంలో పలు కథనాలు వచ్చిన నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం ముగియనుండటంతో ప్రధానమంత్రి గత కొద్దిరోజులుగా వరుస ర్యాలీల్లో పాల్గొంటూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారంటూ ప్రచారం సాగించారు. ఆదివారంనాడు ఆర్కే పురం ర్యాలీలో వసంత పంచమి రాకతో వాతావరణంలో కొత్త ఉత్సాహం కనిపిస్తోందని, ఢిల్లీలో మరికొద్ది రోజుల్లో అభివృద్ధి గాలులు వీచనున్నాయని అన్నారు. ఈసారి ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం రాబోతోందన్నారు. ఆప్ ప్రభుత్వం 11 ఏళ్లు వృథా చేసిందని, ఢిల్లీ ప్రజలకు సేవ చేసే ఒక్క అవకాశం తమకు ఇవ్వాలని ఆయన కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఎలాంటి సమస్య పరిష్కారానికైనా తాను వెనుకాడేదని లేదని హామీ ఇచ్చారు. ఢిల్లీలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం వస్తే ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబాల్లో వెలుగులు నిండుతాయని అన్నారు. ఒక్క మురికివాడను కూడా కూల్చే ప్రసక్తి లేదని, మురికివాడల్లో నివసించే వారికి కేవలం రూ.5కే పూర్తి పోషకాహారం అందిస్తామని, అటోడ్రైవర్లు, డొమిస్టిక్ వర్కర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, ప్రస్తుతం అమల్లో ఉన్న పథకాలను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడతాయి.

## విద్యా వ్యవస్థపై తెలంగాణ ప్రభుత్వం
# కీలక నిర్ణయం

శ్రీ విద్య సరస్వతి అమ్మవారిని మంత్రి పొన్నం ప్రభాకర్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...తెలంగాణలో ప్రతి ఒక్క బిడ్డ ఉన్నత విద్యావంతుడై తెలంగాణ అభివృద్ధితో పాటుగా దేశంలో కూడా అన్ని రంగాల్లో ముందు ఉండాలని అమ్మవారి కటాక్షం ఉండాలని కోరుకున్నానని చెప్పారు. తల్లిదండ్రులు మీరు ఒక పూట శ్రమపడ్డ పిల్లలను చదివించడానికి శ్రద్ధ వహించాలని అన్నారు. ఏ ఆస్తి అన్న ఎప్పుడైనా పోవచ్చు కాని విద్యాకు సంభందించిన ఆస్తి ఎప్పుడు పోదని చెప్పుకొచ్చారు. తెలంగాణలో అటు బాసర ఇటు వర్గల్ సరస్వతి అమ్మవారి ఆలయాలు మన ప్రాంతంలో ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వం తరఫున దేవాలయాల అభివృద్ధికి కానీ దేవాలయాలకు సంబంధించిన విద్యాలయాలకు అభివృద్ధికి సంభందించిన విషయంలో అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలను బాలకార్మికులుగా చేర్చే ప్రయత్నం చేయొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

వివరాలు ఇవ్వలేదు..

ప్రధాన రాజకీయ పార్టీ పెద్దలు కులగణనలో వివరాలు ఇవ్వలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కల్వకుంట్ల ఫ్యామిలీలో ఎమ్మెల్సీ కవిత తప్పా ఎవరూ వివరాలు ఇవ్వలేదని చెప్పారు. సర్వే కోసం వెళ్లిన వాళ్లపైకి కుక్కలను వదిలిన వారూ ఉన్నారని అన్నారు. సహాయ నిరాకరణ లాగా కొందరు కావాలని వివరాలు ఇవ్వలేదని చెప్పారు. కులగణనపై అన్ని రాజకీయ పార్టీలు తమ స్టాండ్ ఏంటో తెలియజేయాలని చెప్పారు. గాంధీ భవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. బలహీన వర్గాల కోసం రేపు అసెంబ్లీలో అన్ని పార్టీలు తమ వాదన వినిపించాలని అన్నారు.

కులగణన అడ్డుకుంటే ఊరుకునేది లేదు..

కులగణన ఒక ఉద్యమం లాగా చేశామని చెప్పారు. రాష్ట్రంలో ఎవరు ఎంత అనే లెక్క తేలిందన్నారు. క్యాబినెట్ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. కులగణన చేస్తామని మాట ఇచ్చాం. చేసి చూపించామన్నారు. కులగణన అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కులగణన కోసం పోరాటం చేసిన వారందరిని ప్రశంసించారు. ప్రభుత్వం నిర్ణయం నుంచి నివేదిక దాకా కులగణన ప్రక్రియలో భాగం అయినందుకు గర్వంగా ఉందన్నారు. బీసీ సోదరులందరూ రేపు ఉత్సవాలు జరపాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ రేపు అసెంబ్లీకు రావాలని కోరారు. బీసీలకు న్యాయం జరగాలని కోరుకుంటే కేసీఆర్ రేపు అసెంబ్లీకి వస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## రైల్వే బడ్జెట్‌లో తెలంగాణకు భారీ
# కేటాయింపులు..

7 నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే నమో భారత్ రైళ్లు (సమీప నగరాల మధ్య), అమృత్ భారత్ రైళ్లు (తక్కువ ఖర్చుతో మెరుగైన సౌకర్యాలతో కూడిన రైళ్లు) అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో రూ.84,559 కోట్ల విలువైన పనులు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. 74 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేశమని.. 1560 కిలోమీటర్ల మేర కొత్త రైలు మార్గాన్ని ఏర్పాటు చేశామన్నారు. 16 జిల్లాలను కలుపుతూ 8 వందేభారత్ రైళ్లు ఏపీకి సేవలు అందిస్తున్నాయన్నారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని వందేభారత్ రైళ్లు వస్తాయని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ పనులన్నీ పూర్తయితే ప్రయాణికులకు అనేక సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

## పంతానికిపోతే ఇరు
# రాష్ట్రాలకూ నష్టమే

గోవింద్ మోహన్ అధ్యక్షతన రెండు రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్న విభజన అంశాలను పరిష్కరించుకోవడంపై భేటీ జరిగింది. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు ఇతర అధికారులు హాజరయ్యారు.
ఈ భేటీలో విభజన చట్టంలోని 9, 10 షెడ్యూల్‌లోని సంస్థల ఆస్తులు, అప్పుల పంపకాలపై ప్రధానంగా చర్చ జరిగినట్టు సమాచారం. దాదాపు రెండేళ్ల తర్వాత విభజన చట్టం అమలుపై హోంశాఖ లోతుగా సమీక్షించింది. విభజన చట్టం కింద కేంద్రం పంపిణీ చేయాల్సిన నిధులపైనా చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఆస్తులు, నిధుల పంపకాలలో సమస్యలపై ఇరు రాష్ట్రాలూ సానుకూల దృక్పథంతో ఉండాలని, సమన్వయంతో సమస్యలు పరిష్కరించుకోవాలని హోంశాఖ అధికారులు హితవు పలికారు. రెండు రాష్ట్రాల్లో మౌలిక వసతుల ప్రాజెక్టులకు మద్దతు ఉంటుందని తెలిపారు. తమకే ఎక్కువ కావాలని పట్టుబడితే ఇద్దరికీ నష్టం వస్తుందని చెప్పినట్టు సమాచారం. 9, 10 షెడ్యూల్‌లోని సంస్థల విషయంలో న్యాయ సలహాలు తీసుకుని ముందుకెళ్లాలని అధికారులు నిర్ణయించారు. తదుపరి భేటీలో ఒక నిర్ణయం తీసుకుందామని హోంశాఖ కార్యదర్శి చెప్పినట్టు తెలిసింది.

## మరో ఏడుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేలకు
# సుప్రీం నోటీసులు

ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్ ద్విసభ్య ధర్మాసనం నేడు విచారణ చేపట్టింది. ఎమ్మెల్యేల దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్ల వెంకట్రావు అనర్హత పిటిషన్లతో పాటు కలిపి విచారిస్తామని కోర్టు వెల్లడించింది. ఏడుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న పిటిషన్లను ప్రతివాదులైన తెలంగాణ స్పీకర్ తరఫు న్యాయవాది ముకుల్ రోహిత్గికి అందజేయాలని ధర్మాసనం ఆదేశించింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు కూడా సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది.
ఫిబ్రవరి 10కి వాయిదా వేసిన ధర్మాసనం
ఇదే వ్యవహారంపై గతంలో దాఖలైన పిటిషన్‌కు కేటీఆర్ వేసిన పిటిషన్‌ను ధర్మాసనం జతచేసింది. పాత పిటిషన్‌తో కలిపి కేటీఆర్ పిటిషన్‌పై విచారణ చేస్తామని చెబుతూ తదుపరి విచారణను సుప్రీంకోర్టు ఈ నెల 10కి వాయిదా వేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన పిటిషన్‌పై రెండు రోజుల క్రితం సుప్రీంలో విచారణ జరుగగా.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ ఆలస్యం చేయడాన్ని తప్పుపట్టింది. ఇంకా ఎంత సమయం కావాలంటూ గత విచారణలో గట్టిగా ప్రశ్నించింది.

## గులాబీ బాస్‌కు నోటీసులు..

కొనసాగే అర్హత లేదని నోటీసులో పేర్కొంది.ఈ మేరకు ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ ఇన్ తెలంగాణ తరఫు న్యాయవాది పాదూరి శ్రీనివాస్ రెడ్డి మెయిల్, స్పీడ్ పోస్ట్ ద్వారా నోటీసులు పంపించారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో కేసీఆర్ పోరాటం చేయాలని లేదంటే అపోజిషన్ లీడర్‌గా తొలగించాలని డిమాండ్ చేశారు.

# ఎస్సీ వర్గీకరణపై సబ్ కమిటీ

సబ్ కమిటీ సూచన మేరకు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి షమీం అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ నియామకమైంది. దీంతో జస్టిస్ షమీం అక్తర్ కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి ఎస్సీ వర్గీకరణపై నివేదికను సిద్ధం చేసింది. ఫైనల్ రిపోర్టును కమిషన్ సోమవారం సబ్ కమిటీకి అందజేయనుంది. ఎస్సీ వర్గీకరణ నివేదికను మంగళవారం నాటి కేబినెట్, అసెంబ్లీ సమావేశాల్లో పెట్టి ప్రభుత్వం ఆమోదించనుంది.
కాగా స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై చర్చించేందుకు అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం అవుతోంది. మంగళవారం శాసనసభ, మండలి ప్రత్యేక భేటీ జరగనుంది. దానికి ముందు ఉదయం 10 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమై అజెండాను ఖరారు చేయనుంది. సమగ్ర ఇంటింటి సర్వే పేరిట కులాల వారీగా ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థితిగతులపై సర్వే నిర్వహించిన ప్రణాళికా విభాగం.. సంబంధిత నివేదికను ఆదివారం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సారథ్యంలోని మంత్రివర్గ ఉపసంఘానికి సమర్పించింది. అలాగే ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఏకసభ్య న్యాయ కమిషన్ కూడా ఉత్తమ్ నేతృత్వంలోని మంత్రివర్గ ఉప సంఘానికి సోమవారం నివేదిక ఇవ్వనుంది. మరోవైపు స్థానిక ఎన్నికల్లో బీసీ కోటాపై విశ్రాంత అధికారి బూసాని వెంకటేశ్వరరావు నేతృత్వంలో ఏర్పాటైన కమిషన్ కూడా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. ఈ క్రమంలో మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనున్న మంత్రివర్గ సమావేశంలో సమగ్ర ఇంటింటి కులగణన సర్వే, స్థానిక ఎన్నికల్లో బీసీ కోటా, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై సమీక్షించనున్నారు.

అనంతరం ఈ అంశాలపై చర్చించేందుకు అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం అవుతుంది. ఉదయం 11 గంటలకు ప్రారంభమవనున్న సమావేశం.. ఈ అంశాలపై చర్చ ముగిసే వరకూ కొనసాగనుంది. బీసీ కేటగిరీ ముస్లింలతో కలుపుకొని రాష్ట్రంలో బీసీ జనాభా 56.33 శాతం మేరకు ఉన్నట్లు సమగ్ర కులగణన సర్వే తేల్చింది. ఈ వివరాల ఆధారంగానే బూసాని వెంకటేశ్వరరావు కమిషన్.. స్థానిక ఎన్నికల్లో బీసీ కోటాపై నివేదిక ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు. కులగణన సర్వే ప్రకారం ఎస్సీ, ఎస్టీ జనాభా 27.88 శాతం మేరకు ఉంది. అంటే వారికి స్థానిక సంస్థల్లో 27 నుంచి 28 శాతం వరకు రిజర్వేషన్ కల్పించాల్సి ఉంటుంది. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం బీసీలకు దక్కే రిజర్వేషన్ 22–23 శాతం మాత్రమే. బీసీ జనాభా దామాషా ప్రకారం స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ పెంచాలంటే పార్లమెంటులో చట్ట సవరణ చేయడంతో పాటు 9వ షెడ్యూల్‌లో పేర్కొనాల్సిందే. ఈ మేరకు సమగ్ర వివరణతో కూడిన నివేదికను బూసాని కమిషన్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామంటూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లు పెంచడానికి వీలుగా ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లోనే చట్టాన్ని సవరించాలని కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించి, కేంద్రానికి పంపనున్నట్లు తెలిసింది. అలాగే ఎస్సీ వర్గీకరణపైనా అసెంబ్లీలో చర్చించి, నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

## నల్గొండ - ఖమ్మం - వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల
# నోటిఫికేషన్ విడుదల

ఈనెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4:00 వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగనుంది. మార్చి 3న ఓట్ల లెక్కింపు జరుగనుంది. వరంగల్– ఖమ్మం– నల్గొండ నియోజకవర్గ పరిధిలో మొత్తం 200 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ ఇలాత్రిపాఠి తెలిపారు. అలాగే ఈ ఎన్నికల్లో 24,905 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

అటు ఏపీలో కూడా గుంటూరు – కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక నోటిఫికేషన్ విడుదలైంది. ఫిబ్రవరి 3 నుంచి నామినేషన్ల స్వీకరణ మొదలవగా..10 తేది వరకూ నామినేషన్లను స్వీకరించనున్నారు. 11 తేదీన నామినేషన్లను పరిశీలిస్తారు. అలాగే 13న నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు. అనంతరం ఈనె 27న తేదీన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్జరుగనుంది. మార్చి 3న కౌంటింగ్ జరుగనుంది. గ్ర్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి రాజాను కూటమి బలపరిచిన అభ్యర్థిగా ఉన్నారు. పీడీఎఫ్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ లక్ష్మణరావు ఉన్నారు. అయితే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా వైసీపీ ఉండనుంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ లక్ష్మణరావు పదవి కాలం మార్చి 27తో ముగుస్తున్న నేపథ్యంలో ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది.

# ప్రజావాణి లో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### ... జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 3 / అక్షరం న్యూస్ – సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.

గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు....

.దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామానికి చెందిన ఇస్లావత్ బదిలీ భర్త రాములు నా భర్త మూడు సంవత్సరాల క్రితం చనిపోయినాడు అని అతని యొక్క వృద్ధాప్య పెన్షన్ రద్దు చేయబడినదని వయోభారం వల్ల నాకు పక్షవాతం వచ్చినదని కావున నాకు వృద్ధాప్య పింఛను మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తులు పరిశీలించి తగు చర్యలు నిమిత్తం డి ఆర్ డి ఓ కి ఎండార్స్ చేశారు.పాల్వంచ మండలం పిల్లవాగు గ్రామానికి చెందిన ఆదివాసి గిరిజన చిన్న సన్నకారు రైతులకు ఉన్నటువంటి భూమిలో వర్షం నీటి మీద ఆధారపడి పంటలు పండిస్తున్నామని, వర్షాలు లేకపోవడం వల్ల మా పొలంలో వేసిన పంటలు మొత్తం ఎండిపోవడం జరిగిందని మా యొక్క స్థితిగతులను పరిశీలించి మా పొలాల్లో వ్యవసాయ బోర్లు మరియు విద్యుత్ సౌకర్యం కల్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఐటీడీఏ పీవో కి ఎండార్స్ చేశారు. కొత్తగూడెం మండలం రామవరం 10వ వార్డు మరియు 6వ వార్డు మధ్యలో ఉన్న వాగు ( కుంట) యందు వ్యర్థాల వలన గ్రామ ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతూ అందులో నివసిస్తున్న విషపురుగులు, పాములు, దోమల వలన వచ్చే రోగాలతో అనేక రకములుగా ఇబ్బందులు పడుతున్నామని అట్టి కుంట నందు తుమ్మ చెట్లు ఏపుగా పెరిగి అందులో అసాంఘిక కార్యక్రమాలు మరియు చీకటి సమయంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నదని కొత్తగూడెం మున్సిపాలిటీ వారికి ఆదేశాలు జారీ చేసి అట్టి కుంటను శుభ్రం చేసి గ్రామ ప్రజలకు దాని వలన వచ్చే రోగాల బారి నుండి కాపాడగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ కు ఎండార్స్ చేశారు. కొత్తగూడెం మండలం 36వ వార్డుకు చెందిన అజ్మీర సురేష్ తండ్రి కిషన్ నాకు ఎటువంటి ఉపాధి లేక రోజు కూలి పనులకు వెళ్తున్నానని ఏదైనా ఎస్టీకి సంబంధించిన స్కీం కింద స్వయం ఉపాధికి ముద్ర లోన్ ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం గిరిజన సంక్షేమ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. కొత్తగూడెం మండలం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని సఫాయి బస్తీ నందు గల మా ఇండ్లపై నుండి విద్యుత్ శాఖ వారు 11 కే వీ లైన్ వేసి ఉన్నారని దీనివల్ల మాకు ఏ సమయంలోనైనా ప్రమాదం సంభవిస్తుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని మా ఇండ్లపై ఉన్నటువంటి 11 కే వీ లైను వెంటనే తొలగించుటకు చర్యలు తీసుకోగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం విద్యుత్ శాఖ అధికారులకు ఎండాస్ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మరియు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



## క్యాన్సర్ పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగ ఉండాలి..

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి.

భద్రాద్రి కొత్తగూడెం / పాల్వంచ / ఫిబ్రవరి 3 / అక్షరం లీగల్ న్యూస్ –
క్యాన్సర్ పట్ల ప్రతి ఒకరు అప్రమత్తంగ ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గొల్లపూడి భానుమతి అన్నారు. సోమవారం పాల్వంచ మండలం పాల్వంచ లో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఉమెన్స్ కాలేజ్ లో "ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం" సందర్భంగ జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి ముఖ్య అతిథిగ పాల్గొని మాట్లాడారు. సకాలంలో గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకుని, బలమైన సంకల్పంతో, సమర్థమంతమైన వైద్యము తో క్యాన్సర్ వ్యాధి నుండి బయట పడవచ్చు అని అన్నారు. క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రపంచంలో అత్యధిక మరణాలు క్యాన్సర్ వలన వస్తుందని కొత్తగూడెం జనరల్ హాస్పిటల్ డాక్టర్ పృధ్వి, డాక్టర్ తేజశ్రీ,డాక్టర్ సాగరిక అన్నారు. రోగం కంటే భయమే ప్రమాదం అని తెలిపారు. ప్రాథమిక దశలో రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ ను గుర్తించడం, సరైన చికిత్స ద్వారా నయం చేయవచ్చని తెలిపారు. వివిధ రకాల క్యాన్సర్ అయినా రొమ్ము, గర్భాశయం, గొంతు క్యాన్సర్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సరైన ఆహారం తీసుకుంటూ వైద్యుల సలహాలను పాటిస్తే క్యాన్సర్ ను జయించవచ్చు అని పలువురు వ్యక్తులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జనరల్ హాస్పిటల్ డాక్టర్ పృధ్వి వైద్యురాలు డాక్టర్ తేజశ్రీ, డాక్టర్ సాగరిక, న్యాయవాది మెండు రాజమల్లు, కళాశాల ప్రిన్సిపల్ అనురాధ, వైస్ ప్రిన్సిపల్ సంగీత , లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పకడ్బందీగా ఇంటర్ పరీక్షలను నిర్వహించాలి

**జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మజ**
**మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణ..**
**ఇంటర్ పరీక్షల కోసం 72 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు..**
**ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా రెవెన్యూ అధికారిణి.**





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 3( అక్షరంన్యూస్)**
జిల్లాలో ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారిణ ఏ. పద్మజ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోనీ తన ఛాంబర్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా రెవెన్యూ అధికారిణి సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా రెవెన్యూ అధికారిణి మాట్లాడుతూ,లి మార్చి 5 నుంచి మార్చి 25 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం12.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 22 వరకు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే 36660 మంది విద్యార్థుల కోసం 72 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు జిల్లా రెవెన్యూ అధికారిణి కి తెలిపారు. ఇంటర్ పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగునీరు, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం సకాలంలో హాజరయ్యే విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలని అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారిణి అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, పోస్టల్ శాఖ నుండి ఆర్. నారాయణ, టిజి ఆర్టీసీ నుండి దినేష్ కుమార్, సాంఘీక సంక్షేమ శాఖ ఆర్సీఓ విజయలక్ష్మి, మైనారిటీ శాఖ ఆర్సీఓ వెంకట రామయ్య, విద్యా శాఖ నుండి భానుప్రకాశ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని కలిసిన దగ్గుల నాగిరెడ్డి,



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 3 ( అక్షరంన్యూస్)**
జనగామ జిల్లా పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డిని తల్లాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి, వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పగడా లచ్చిరెడ్డి కలిశారు. సోమవారం పాలకుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు వారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో బంధుత్వం ఉండటంతో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు వెల్లడించారు.

# పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి....


**రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి అశోక్ కుమార్**
**స్థానిక ఎన్నికల సన్నద్ధతపై అదనపు కలెక్టర్లతో**
**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన..**
**రాష్ట్ర ఎన్నికల కమీషన్ కార్యదర్శి**



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్)**
రాబోయే స్థానిక సంస్థల, గ్రామ పంచాయతీల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమీషన్ కార్యదర్శి ఎం. అశోక్ కుమార్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల కమీషన్ కార్యదర్శి, స్థానిక ఎన్నికల సన్నద్ధతపై అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ఖమ్మం కలెక్టరేట్ నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, సంబంధిత అధికారులతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. గ్రామ పంచాయతీలలో 2వ సప్లిమెంట్ ఓటర్ జాబితా మ్యాపింగ్, మండలాలకు ఎంపిటిసిల కేటాయింపు, ఎంపిటిసి, జెడ్పిటిసి ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల నిర్వహణకు అవసరమైన మ్యాన్ పవర్, బ్యాలెట్ బాక్సుల సన్నద్ధత, సిబ్బందికి అవసరమైన శిక్షణ, రిటర్నింగ్ అధికారుల నియామకం, బ్యాలెట్ పేపర్ల ముద్రణ తదితర అంశాలపై కార్యదర్శి, అదనపు కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా చర్చించారు. ఈ సందర్భంగా లిరాష్ట్ర ఎన్నికల కమీషన్ కార్యదర్శి మాట్లాడుతూ,లి రాష్ట్రంలో గ్రామ పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ఎంపీటీసీ పరిధి చెక్ చేసుకోవాలని, ఎంపిడీఓలు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. మండల స్థాయిలో అందుబాటులో ఉన్న సిబ్బంది ఎన్నికల సమయంలో ఏ బాధ్యతలను నిర్వర్తించాలో స్పష్టమైన ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అవసరమైన బ్యాలెట్ పత్రాలు, బాక్సులు స్ట్రాంగ్ రూమ్ లలో అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఎన్నికలు వస్తే చేయాల్సిన పనులను మండల పంచాయతీ అధికారి, ఎంపిడిఓ కలిసి లిస్ట్ ఔట్ చేసుకోవాలని, ప్రతి పనికి ఒక అధికారికి బాధ్యతలు అప్పగించాలని, అవసరమైన సిబ్బంది, మెటీరియల్ వివరాలు అందించాలని ఆయన సూచించారు.
ఎంపిటిసి, జెడ్పిటిసి, గ్రామ పంచాయతీ ఎన్నికలకు అవసరమైన రిటర్నింగ్ అధికారులను గుర్తించి వారికి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులుగా నియమించబడిన వారికి చేపట్టాల్సిన విధులను వివరిస్తూ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయాలని, వారిని పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయాలని అదనపు కలెక్టర్ లను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ ప్రణాళికలు చేసుకోవాలని, ఎన్నికల సమయంలో బ్యాలెట్ బాక్స్ ల తరలింపుకు అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల వ్యయ పరిశీలనకు అవసరమైన బృందాలు ఏర్పాటు చేసుకొని సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బంది సిద్ధం చేసుకోవాలని, ఎంపిటిసి, జెడ్పిటిసి ఓటర్ జాబితా తయారు చేయాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో 2వ దశ సప్లిమెంట్ ఓటర్ జాబితా తయారు చేసి పోలింగ్ కేంద్రాల ఓటర్లను మ్యాప్ చేయాలని, దివ్యాంగ ఓటర్లకు కల్పించాల్సిన వసతులపై ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, ఎన్నికల కమీషన్ కార్యదర్శి అందించిన సూచనలను నోట్ చేసుకున్నామని, క్షేత్ర స్థాయిలో రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాలను తప్పకుండా పాటిస్తూ రాబోయే ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిపిఓ ఆశాలత, డిప్యూటీ సిఇఓ కె. నాగపద్మజ, డి.ఎల్.పి.ఓ. రాంబాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాంది చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం..

## వసంత పంచమి వేడుకలు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 3 అక్షరం న్యూస్:**
నాంది చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సరస్వతి మాత విగ్రహానికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామస్తులు, యువకులు నాంది చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొని రక్తదానం శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది సుమారు 44 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు నాంది చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల నుంచి రక్తాన్ని స్వీకరించారు ప్రతి ఏటా వసంత పంచమి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు అనంతరం గురువులను సన్మానించి పాదపూజ చేశారు.1992-1993 సంవత్సరంల విద్యార్థులు ఈ కార్యక్రమంలో నాంది చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బెల్లంకొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొల్లూరి హరిప్రసాద్, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్, నాయకులు మాదాస్ సతీష్, కర్ణాకర్ ఇబ్రహీం సాగర్ దేవయ్య ట్రస్టు సభ్యులు మహిళలు, యువకులు తదితరులు ఉన్నారు.

# సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాధవ్ అన్నారు సోమవారం హైదరాబాదులోని టూమర్ రిజల్ట్స్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ లో సమాచార హక్కు చట్టం 2005 పై రెండు రోజుల శిక్షణ తరగతులను ప్రారంభించారు. మొదటి రోజైన సోమవారం నాడు జరిగిన శిక్షణ తరగతుల్లో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టపడడం పరచడానికి, రాష్ట్రంలోని ప్రతి పౌరుడు సమాచార చట్టం హక్కు ద్వారా ఏమేమి సమాచారం పొందవచ్చు తెలుసుకోవడానికి అదేవిధంగా రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే అవకాతవకలను సమాచార హక్కు ద్వారా ప్రశ్నించడానికి ఉన్న అవకాశాలను ఉపయోగించుకోవడానికి ఈ హక్కులు ఉపయోగపడతాయని అని తెలిపారు ఈ హక్కులను సాధించడానికి ప్రతి పౌరుడు కూడా విధిగా సమాచార హక్కు గురించి తప్పనిసరిగా నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయినా సింగరేణి కంపెనీలో పనిచేసిన ఉద్యోగులు అదేవిధంగా విశ్రాంతి ఉద్యోగుల లకు సంబంధించిన రావాల్సిన గ్రాట్యుటి పెన్షన్, ప్రావిడెంట్ ఫండ్, సెటిలింగ్ అలవెన్స్ తదితర చెల్లింపులపై సమాచార హక్కు చట్టం ద్వారా తెలుసుకోవచ్చు అని అన్నారు ఎవరు అన్నారు. అదేవిధంగా కార్మికులకు సంబంధించిన గృహ వసతి, ప్రమోషన్ పాలసీ బదిలీలు అరె తదితర విషయాల్లో కూడా ప్రశ్నించే విశ్వత అధికారము ఈ సమాచార హక్కు చట్టానికి ఉందని తెలిపారు. ఈ విషయాలపై అవగాహన పెంచుకోవడానికి నిర్వహించిన రెండు రోజులపాటు శిక్షణ తరగతుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వివిధ డిపార్ట్మెంట్లు చెందిన ఉద్యోగులు అధికారులు అదేవిధంగా మంచిర్యాల రామగుండం, హైదరాబాదు ప్రాంతాల నుంచి సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున ఆళవందార్ వేణుమాధవ్ రాళ్ల బండి రాజన్న, పెద్దపల్లి కోటిలింగం, మెరుగు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైన్స్ పర్మిట్ రూమ్ లో వ్యక్తి మృతి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -03(అక్షరం న్యూస్ )**
, ముస్తాబాద్ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద తాజు లాల్ వైన్ షాప్ లో పర్మిట్ రూమ్ సప్లయర్ గా పనిచేసే తీపిరి నారాయణ(53) మృతి చెందాడు వివరాలకు వెళ్తే ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామానికి చెందిన తీపూరి నారాయణ పర్మిట్ రూమ్లో ప పనిచేసి రాత్రి పర్మిట్ రూంలోనే పడుకుని ఉదయం పర్మిట్ రూంలో హఠాత్తుగా కిందపడి మృతి చెందాడని స్థానిక ఎస్ ఐ తెలిపారు గుండెపోటు తో లేదా మూర్ఛ వ్యాధి తో మృతి చెంది ఉండవచ్చునని తెలిపారు మృతుని భార్య గత 8సంవత్సరాల క్రితం మృతి చెందింది అని మృతుని కొడుకు తీపిరి శ్రీకర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేపట్టినట్లు ఎస్ ఐ గణేష్ ఒక ప్రకటన లో తెలిపారు

# బీసీ డిక్లరేషన్ అమలు పరచాలి

## దొర గొల్ల బాలయ్య



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -03(అక్షరం న్యూస్ )
శాసనసభ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయాలని ముస్తాబాద్ బీ ఆర్ ఎస్ పార్టీ మండల బీ సి విభాగం కార్యవర్గ సభ్యులు, మేజర్ గ్రామ పంచాయతీ ముస్తాబాద్ మాజీ వార్డు సభ్యుడు దొర గొల్ల బాలయ్య యాదవ్ డిమాండ్ చేశారు.బీసీ సబ్ప్లాన్ అమలు చేసి వారికి ఏటా రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్రవేశపెట్టబోయే రాష్ట్ర బడ్జెట్లో ఇందుకు అనుగుణంగా నిధు లు కేటాయించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై ఏ మాత్రమూ చిత్తశుద్ధి ఉన్నా వెంటనే బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# సెస్ కార్యాలయంలో విద్యుత్ ప్రజావాణి

**రాజన్న సిరిసిల్ల / ముస్తాబాద్/ఫిబ్రవరి-03(అక్షరం న్యూస్)**
ముస్తాబాద్ మండల కేంద్రం లోని మండల సెస్ కార్యాలయంలో డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఏఈ సిహెచ్ విష్ణు తేజ ఆధ్వర్యంలో విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం ప్రతి సోమవారము ఈ కార్యక్రమాన్ని విధిగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రజలు విద్యుత్ సమస్యల దరఖాస్తులను అందజేయాలని, వాటి పరిష్కారం కోసం తగిన కృషి చేస్తామని అన్నారు. వినియోదారులు విద్యుత్ బకాయిలను చెల్లించి సహకరించాలని కోరారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లుగా తెలిపారు. లైన్ మేన్ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు..




# అడవులు లేనిది.. అభివృద్ధి లేదు.. అభివృద్ధి చెందలేం

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ప్రకృతిని వెంటబెట్టుకొని, ప్రకృతితోనే నడవాలి..**
**-అటవీ కార్యాలయ భవన శతాబ్ది వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్..**





**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్)**
అడవులు లేనిది అభివృద్ధి లేదని, అభివృద్ధి చెందమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం అటవీశాఖ కార్యాలయ భవన శతాబ్ది ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డా. సి. సువర్ణ, సిసిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ డా. భీమా నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ అధికారులకు నివాళులర్పించారు. అటవీశాఖ లో పనిచేసి పదవీ విరమణ పొందిన, శాఖలో పనిచేస్తున్న అధికారులు తమ అనుభవాలను తెలిపారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ పై డాక్యుమెంటరీ ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతి ని ప్రక్కన పెట్టుకొని, ప్రకృతి వెంట నడిస్తేనే అన్ని విధాలా ప్రయోజనమన్నారు. అటవీశాఖ కార్యాలయం, కలెక్టర్ క్యాంపు కార్యాలయం, పోలీస్ కమీషనర్ క్యాంపు కార్యాలయాల నిర్మాణం వంద సంవత్సరాలకు పైగా జరిగి, ఇప్పటికి ఉపయోగం ఉన్నాయి. ఇన్ని సంవత్సరాలుగా ఎంతో మంది పెద్దలు అద్భుతంగా పనిచేశారు కాబట్టి, మాకు అప్పుడు ఇక్కడ పనిచేసే అదృష్టం కల్గిందని భావిస్తామన్నారు. కనిపించేది కలెక్టర్, సిపి, డిఎఫ్ఓ అయిన, వారి వెనుక పనిచేసేది వందలాది మంది ఉంటారన్నారు. ప్రతి ఎకరం అటవీ భూమిని కాపాడడానికి అటవీశాఖ అహర్నిశలు కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. అడవులు అడవులు అవసరమా అనే భావన ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఉందని, అడవులు లేనిది అభివృద్ధి లేదని అన్నారు. కృత్రిమ భవనాలు, వస్తువులు కట్టుకొని కొంతకాలం సంతోషంగా వుండగలమేమో కానీ, వచ్చే తరాలకు అన్య6చేసిన వారమవుతామన్నారు. ప్రతి పండగ లో ప్రకృతి ఉంటేనే అభివృద్ధి అనే నమ్మకం పెట్టుకున్నాం, అదే ఆలోచనతోనే ముందుకు వెళుతున్నామన్నారు. అడవుల కున్న విలువ, అడవుల అవసరం గురించి విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో అవగాహన, చైతన్యం తేవాలన్నారు. ప్రకృతిని తోడుపెట్టుకుంటే ఆర్థికంగా బలపడవచ్చు, ఆరోగ్యా%శీ%గా బలపడవచ్చు, వచ్చే తరాలకు ఒక మంచి ఆస్తిని ఇవ్వవచ్చన్నారు. వైల్డ్ లైఫ్, ఎకో టూరిజానికి అటవీశాఖ చేస్తున్న కృషికి సంపూర్ణ%శీ%గా సహకరిస్తామని కలెక్టర్ అన్నారు. విద్య, వైద్యం, అడవులు అందరికి ఉపయోగంగా వుంటాయని, అందరికి అభివృద్ధి ఇస్తుందని, కాని దాని విలువ కొందరికే తెలుస్తుందని అన్నారు. అందరికోసం కొందరి శ్రమ పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ విశ్రాంత అధికారులు, ఎఫ్డివో లు, ఎఫ్ఆర్వో లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా అర్జీలను వెంటనే పరిష్కరించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్)**

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్, డిఆర్వో ఏ. పద్మజ, డిఆర్డీవో సన్యాసయ్య లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజావాణికి సంబంధించి వచ్చిన ప్రతి అర్జీనీ పరిశీలన చేసి పెండింగ్ లో లేకుండా వెంటనే పరిష్కరించాలని అన్నారు. రఘునాథపాలెం మండలం చింతగట్టు రెవెన్యూ గ్రామానికి చెందిన కే. ద్రౌపది గ్రామంలో తనకు ఒక ఎకరం 15 గుంటల వ్యవసాయ భూమి ఉందని, ఆ భూమికి రైతు భరోసా డబ్బులు, ఉపాధి హామీ కూలీ డబ్బులు, గ్యాస్ సబ్సిడీ డబ్బులు తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ నందు జమ కాగా, బ్యాంకు వారు ఆ డబ్బులను రుణం క్రింద నిలిపివేయడం జరిగిందని, ఆ డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు రాస్తూ వెంటనే పరిశీలించి సమస్య పరిష్కరించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన సి.హెచ్. మట్టయ్య తనకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్ లో పేరు తప్పుగా నమోదయిందని, దీని వల్ల తనకు ఫించన్ రావడం లేదని, తనకు ఫించన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు 2చేసుకోగా, డిపిఎం చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం నగరం విడిఓస్ కాలనీకి చెందిన ఎస్. ప్రసాద్ రెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సిబ్బంది నిర్లక్ష్యం వల్ల తనకు నాలుగో విడతలో రుణమాఫీ కాలేదని, రుణమాఫీ



పూర్తి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సహకార అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఏ. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్లాంట్ వితరణ



**కాల్వశ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 3 అక్షరం న్యూస్:**

మండలంలోని ఊసన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చైతన్య స్పందన స్వచ్ఛంద సేవా సంస్థ వారు 50 లీటర్ల కెపాసిటీ గల ప్లాంటును సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యకు అందజేశారు. అనంతరం పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ మిషన్ ను అమర్చగా, దానిని శ్రీరాంపూర్ మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ ప్రారంభించారు. ప్రతిరోజు పాఠశాల పిల్లల తాగునీటి కోసం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య, అమృత సురేష్ కుమార్ రెండు క్యాన్ల మినరల్ వాటర్ ను అర కిలోమీటర్ దూరంలోని మినరల్ వాటర్ ప్లాంట్ వద్దకు వెళ్లి తీసుకొస్తున్నారు. పాఠశాలలో పిల్లలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిని గమనించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య దాతల ద్వారా పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ ను తీసుకురావాలని నిర్ణయించారు. కొంతకాలంగా దాతల కోసం వెతుకుతున్నారు. ఈ క్రమంలో ఊషన్నపల్లి గ్రామానికి చెందిన మంద శ్రీనాథ్ హైదరాబాదులోని సిబిఐటి కాలేజీలో సాంకేతిక విద్యనభ్యసిస్తున్నాడు. కాలేజీకి అనుబంధంగా ఉన్న చైతన్య స్పందన అనే స్వచ్ఛంద సంస్థలో అతడు సభ్యుడుగా పనిచేస్తున్నాడు. పాఠశాలలో పిల్లల త్రాగునీటి కొరత గురించి చెప్పగానే మంద శ్రీనాథ్ స్పందించారు. తమ సంస్థ ద్వారా ఊషన్నపల్లి పాఠశాలకు 50 లీటర్ల సామర్థ్యం గల మినరల్ మినరల్ వాటర్ ప్లాంట్ ను ఇప్పించుటకు సమ్మతించారు. సోమవారం ఆయన తన బృంద సభ్యులతో కలిసి పాఠశాలకు వచ్చి మినరల్ వాటర్ ప్లాంట్ మిషన్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్ లకు అందజేశారు. అనంతరం ఈ మిషన్ ప్లాంట్ ను పాఠశాలలో అమర్చగా, శ్రీరాంపూర్ మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ దీనిని ప్రారంభించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలు గ్రామంలోని ప్రజలందరివి అని, వాటిని అభివృద్ధి చేయడానికి, పాఠశాలల్లో పిల్లల సంఖ్యను పెంచడానికి గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ సిరిమల్ల మహేష్ ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్, సిబిఐటి చైతన్య స్పందన సంస్థ తరపున మంద శ్రీనాథ్, అనిల్, బృందం సభ్యులు, ముసుకు మధుకర్, పిల్లల తల్లిదండ్రులు, పలువురు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వబడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి చిన్నచూపు

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 03 :**

కేంద్రంలో మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులో చిన్నచూపు ధోరణి పట్ల టీపిసిసి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి జనగామ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి విచ్చేసి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బిజెపి కేంద్ర ప్రభుత్వ ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాలపై సమానత్వ భావాన్ని మరిచి తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులో చిన్నచూపు చూడటం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు, తెలంగాణకు మాత్రం సవతి తల్లి ప్రేమ చూపించిందని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉన్న హయా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఇప్పటికే 170 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసిందని ఇదిలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో దేశాన్ని తాకట్టు పెట్టాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేసారు.దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దేశ సమతుల్యత,శాంతి,సౌభ్రాతృత్వం,లౌకికవాదాన్ని కాపాడరన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అందుకు వ్యతిరేకంగా లౌకిక వాదం స్థానంలో దేశ ప్రజల మెదలలో మనువాదాన్ని జొప్పించి భారతదేశాన్ని నాశనం చేయాలని



చూస్తున్నారని అయన మండిపడ్డారు, రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని బలపర్చాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బోనాసి క్రాంతి కుమార్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మసాన్ పల్లి లింగాజీ,గాదే మహేందర్ రెడ్డి, మేకల నరేందర్,నామాల బుచ్చయ్య గౌడ్, మండల నాయకులు కొలిపాక మల్లేష్, మహమ్మద్ ఇబ్రహీం పాషా,లోనే శ్రవణ్,గొరిగే రవి, హుస్సేన్, మల్కాపురం లక్ష్మయ్య గౌడ్, వడ్లకొండ శివప్రసాద్, పిఎసిఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు కడారి రవి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మహ్మద్ భాష మియా,మడికంటి మధు,ఆరూరి శ్రీనివాస్, జేరిపోతుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగనాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా....

### -జర్నలిస్టు కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు...




**భద్రాద్రి కొత్తగూడెం,పినపాక,ఫిబ్రవరి 03(అక్షరంన్యూస్):**

పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గోపాలరావు పేట గ్రామంలోని క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న జర్నలిస్టు కప్ క్రికెట్ టోర్నమెంట్ ని సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం కాసేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. అనంతరం వారు మాట్లాడుతూ పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. మండలంలోని అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులతో కలిపి టోర్నమెంట్ నిర్వహించడం వలన అన్ని శాఖల ఉద్యోగుల మధ్య స్నేహపూర్వక సంబంధాలు నెలకొంటాయని అన్నారు. నిత్యం విధి నిర్వహణలో బిజీగా, ఒత్తిడిలో ఉండే ప్రభుత్వ ఉద్యోగులు ఇలాంటి క్రీడలలో పాల్గొనడం వలన మానసికంగా ప్రశాంతంగా ఉండవచ్చు అని అన్నారు. ప్రస్తుతం యువత క్రికెట్ క్రీడ పట్ల ఆసక్తి కలిగి ఉంటున్నారని అన్నారు. ఆదివారం జరిగిన మహిళల అండర్ 19 వరల్డ్ కప్ ని భారత జట్టు గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మహిళల క్రికెట్ జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు. వరల్డ్ కప్ టోర్నమెంట్ లో అద్భుత ప్రదర్శన కనబరిచి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ ని సొంతం చేసుకున్న భద్రాచలం కి చెందిన క్రీడాకారిణి గొంగడి త్రిషను ప్రత్యేకంగా అభినందించారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో జన్మించి పట్టుదలతో అంతర్జాతీయ స్థాయిలో మన జిల్లా పేరును నిలబెట్టడం పట్ల జిల్లా ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపారు. యువత చదువు తో పాటు క్రీడలలో రాణించడం వలన పుట్టి పెరిగిన గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అదేవిధంగా పినపాక మండల కేంద్రంలోని గోపాలరావుపేట గ్రామంలో ఉన్న ఈ క్రీడా ప్రాంగణం చాలా విశాలవంతంగా ఉందని ఈ గ్రౌండ్ ని అధికారికంగా తీసుకొని ప్రత్యేక నిధులు కేటాయించి అన్ని విధాల అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, ప్రెస్ క్లబ్ సభ్యులు బిల్లా నాగేందర్, బూరా శంకర్, కీసర సుధాకర్ రెడ్డి, సనప భరత్, ముక్కు మహేష్ రెడ్డి, కట్టా శ్రీనివాసరావు,కొంపెల్లి సంతోష్, గాడుదల దిలీప్, నిమ్మలింగారెడ్డి,నగేష్, కోటి, జగదీష్, సాయి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గోపాలరావుపేట గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సుకై ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -03(అక్షరం న్యూస్ )**

తాను పుట్టిన గ్రామం పై గ్రామ ప్రజలపై ఉన్న మమకారాన్ని ప్రేమను చాటుతూ గ్రామం తో పాటు మండల ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు తమ వంతు కృషిగా మండల కేంద్రంలో ని పీపుల్స్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే కాంక్ష చాలా గొప్పదని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు.ఆదివారం రోజున వైద్యుడు చింతాజు శంకర్ గూడెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు వైద్యులు రాజారామ్ చింతోజు శంకర్ లను శాలువా తో ఘనంగా సన్మనించారు ఈ సందర్భంగా . ఉచిత వైద్య శిబిరం నిర్వహించాలని కేకే మహేందర్ రెడ్డి వైద్యు లను కోరగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు తమ బృందం వైద్య శిబిరాన్ని నిర్వహించి వైద్య శిబిరం లో 1500 పై చిలుకు గ్రామ ప్రజలు రక్త పరీక్షలు సంబంధిత అనారోగ్య పరీక్షలు చేయించుకోవడం అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గూడెం గ్రామ ఆర్.ఎం.పి డాక్టర్ బొప్ప శ్రీధర్ గూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## తొమ్మిది మంది ప్రొబేషనరీ ఎస్సైలకు పోస్టింగ్..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్)**

తొమ్మిది మంది ప్రొబేషనరీ సబ్- ఇన్స్పెక్టర్లకు (సివిల్) ఐదు నెలల శిక్షణలో భాగంగా వివిధ పోలీస్ స్టేషన్లను కేటాయిస్తూ.. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల ట్రైనీ ఎస్సైలుగా శిక్షణ పూర్తి చేసుకొని ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కు రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు. అప్పగించిన శాఖపరమైన భాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని అకాంక్షించారు.

బదావత్ హరి కృష్ణ - ఖమ్మం రూరల్
మెడమ్ తేజస్వర్ రెడ్డి -రఘునాథపాలెం .
గడ్డాల అశోక్ కుమార్ - సత్తుపల్లి
రామాకృష్ణ పోడిలి - ఖమ్మం వన్ టౌన్
వెంపతి పవన్- వైరా
కొండా సురేష్ -ఖమ్మం త్రీ టౌన్
భనోతు వెంకటేష్ - తల్లాడ
వానంపల్లి రమేష్ - ఖమ్మం టూ టౌన్
సైని నావితా - ఖానాపురం హావేలి

## మీ రాక మాకెంతో సంతోషం..

### మంత్రి పొంగులేటికి ఆరెంపుల గ్రామస్తులు పూల బోకేలతో ఘన స్వాగతం .





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్)**

ఖమ్మం రూరల్ : సర్ నమస్తే సర్... థాంక్యూ సర్ మా ఊరు వచ్చినందుకు....అంటూ ఒక్కొక్కరూ ఒక్కో పూలబొకేతో ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామ పర్యటనకు వచ్చిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఘన స్వాగతం పలికారు. మీ రాక మాకెంతో సంతోషం అంటూ ఆనందం వ్యక్తం చేశారు. అది చూసిన మంత్రి పొంగులేటి మీ ఆదర అభిమానాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారులను కలిసి వారికి అభినందనలు తెలిపారు. ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోసిన పలువురు లబ్ధిదారుల స్థలాలను పరిశీలించారు.

## తల్లాడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన..

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి తల్లాడ/3 (అక్షరంన్యూస్)**

తల్లాడ లోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కివ్యతిరేకంగా నిరసన తెలిపారు.తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ..పార్లమెంట్లో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఎనిమిదవ సారి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ వర్గాలను, పెట్టుబడిదారు వర్గాలను, మెప్పిస్తూ మధ్యతరగతి వర్గాలను ఊరిస్తూ, మసిబూసి మారేడు కాయగా మార్చిన బడ్జెట్. మౌలిక సమస్యలను వదిలేసిన బడ్జెట్.పేదలను నిరుద్యోగులను వంచించిన బడ్జెట్. అధిక ధరలను ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయలేని బడ్జెట్..రానున్న ఎన్నికల నేపథ్యంలో బీహార్ కు వరాలు కురిపించి, తెలంగాణ తదితర రాష్ట్రాలకు మొండి చేయి చూపించిన బడ్జెట్. ప్రతిపక్ష రాష్ట్రాలకు సవతి తల్లి ప్రేమను చూపించిన బడ్జెట్. మధ్యతరగతి ఉద్యోగులకు ఆదాయ పరిమితిని 12 లక్షల దాకా పెంచామని , గొప్పగా ప్రచారం చేసుకుంటున్నది. జీఎస్టీ పేరు మీద విపరీత బాదుడు, బాదుతూ వినియోగ వస్తువులన్నింటినీ ధరలు పెంచి వేశారు. ఆఖరికి పాప్ కార్న్ ను కూడా వదిలిపెట్టలేదు.పెట్రోల్ డీజిల్ మీద అత్యధిక టాక్సు వసూలు చేసి అల్పాదాయ, మధ్యదాయ వర్గాలను విపరీత దోపిడీ చేస్తున్నారు. వీటి ఫలితంగా నిత్యవసర వస్తువులు ధరలన్నీ పెరిగి ప్రజల పై భారం పడుతున్నది.నిరుద్యోగ సమస్య గురించి ప్రస్తావన లేదు. తెలంగాణ రాష్ట్రం నుంచి బిజెపి పార్టీ నుంచి 8 మంది ఎంపీలు ఉన్న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అన్నారుగూడెం, గోపాలపేట గ్రామాల్లో వరి పంటను సందర్శించిన... శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి /తల్లాడ 3 (అక్షరంన్యూస్)**
కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కే. రవికుమార్, ఉద్యాన శాస్త్రవేత్త డా.వి. చైతన్య, విస్తరణ శాస్త్రవేత్త శ్రీమతి. పి.ఎస్.ఎం ఫణి మండల వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్, వ్యవసాయ విస్తరణ అధికారి హసీనా , తల్లాడ మండలంలోని అన్నారుగూడెం, గోపాలపేట గ్రామంలో వరి పంటను సందర్శించి రైతులకు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. వరి..ప్రస్తుతం వరి పిలకవేసే దశలో ఉంది. ఈ దశలో ఉన్న వరిలో "ఆకు ముడత" ఆశిస్తున్నట్లు గమనించడం జరిగింది. ఆకు ముడత...నష్టపరిచే విధానం..ఈ పురుగు ఆశించినప్పుడు ఆకులను నిలువుగా ముడుచుకొని లోపల ఉంటూ, పత్ర హరితాన్ని గోకి తింటూ ఉంటుంది. తద్వారా ఆకుల మీద తెల్లని గీతలను గమనించవచ్చు మరియు ఆకుముడతలను విడదీస్తే లేత పసుపు లేదా ఆకుపచ్చ లార్వాలను గమనించవచ్చు. అదేవిధంగా పొలంలో గుంపులు, గుంపులుగా ఎగిరే రెక్కల పురుగులను కూడా గమనించవచ్చు.ఆర్థిక నష్ట పరిమితి స్థాయి... దుబ్బుకు 2 నుండి 3 కొత్తగా తెల్లగా గీక బడిన ఆకులు, వాటిలో చిన్న లార్వాలు గమనిస్తే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.సస్యరక్షణ చర్యలు..తొలి దశలో ఎసిఫేట్ 75 ఎస్.పి. 1.5 గ్రా లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50ఎస్.పి 2గ్రా లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 ఎస్.సి 0.3 మి.లీ. లేదా ఫ్లూబెండమైడ్ 20 డబ్ల్యు.జి 0.25గ్రా. లేదా ఫ్లూబెండమైడ్ 480 ఎస్. సి 0.1 మి.లి, లీటరు నీటికి కలిపి మందులను మారుస్తూ పిచికారి చేసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో దుగ్గినేని సత్యనారాయణ, తుల్లూరి కృష్ణయ్య, ఆపతి వెంకటరామారావు, ఎల్లంకి వెంకటయ్య, పొన్నం వెంకటయ్య, దొడ్డ సత్యనారాయణ, దొడ్డ శ్రీను, చీకటి వెంకటేశ్వర్లు, తుల్లూరి గోపాలకృష్ణ, మల్లెల గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## కాజిపల్లి అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం



**జ్యోతినగర్, ఫిబ్రవరి 3: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
వసంతపంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని కాజిపల్లి అంగన్వాడీ కేంద్రం 3 లో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. రామగుండం అర్బన్ సి డి పి ఓ గారి ఆదేశాలమేరకు అంగన్వాడీ టీచర్ బి పద్మ అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ పిల్లలు తల్లి దండ్రులు పాల్గొన్నారు

## దాసా ఆంజనేయ విగ్రహ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసి చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ వారి సతీమణి మనాలి ఠాగూర్





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
లివసంత పంచమి సందర్భంగా 108 అడుగుల దోస అంజన్న స్వామి విగ్రహాన్ని ఎనిమిది కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్నాం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు. దేశంలోనే అతిపెద్ద దాసాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.లిరాముడు నడిచిన నేలగా గుర్తింపులి లిపొందిన రామగుండం ప్రాంతంలో దేశంలోనే అతిపెద్ద దాసాంజనేయ విగ్రహ నిర్మాణానికి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ దంపతులు శంకుస్థాపన చేశారు. వేద పండితులు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆంజనేయ విగ్రహ ప్రతిష్టాపన పనులు ప్రారంభమయ్యాయి.. రామగుండం ప్రాంతంలో ఇప్పటికే రాముని గుండాల పేరిట ఆధ్యాత్మిక కేంద్రం ఉండగా, ఇటీవల 1800 సంవత్సరాల క్రితం నాటి పురాతన ఆంజనేయస్వామి విగ్రహం బయల్పడింది. లిఈ క్రమంలో అవిగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ ప్రాంతంలో 108 అడుగుల దాసాంజనేయ స్వామి విగ్రహాన్ని నిర్మించటతో పాటు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసి చూపిస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ విభాగాల అధ్యక్షులు భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారులి

## అండర్-19 ఉమెన్స్ క్రికెట్ విశ్వ విజేతలుగా భారత్... పాల్వంచలో సంబురాలు

### భద్రాద్రి జిల్లా వాసి గొంగడి త్రిషకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్....

### జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాల్వంచ లో విజయోత్సవ ర్యాలీ...



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /ఫిబ్రవరి.02/ అక్షరం న్యూస్: ?**
భద్రాద్రి జిల్లా వాసి గొంగడి త్రిషకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ గా నిలువడంతో హర్షం వ్యక్తం చేసిన జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణ బస్టాండ్ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా మార్కెట్ కు చేరి తిరిగి బస్టాండ్ వరకు అండర్ 19 ఉమెన్స్ క్రికెట్ విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఒలంపిక్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ అండర్ 19 క్రికెట్ విశ్వ విజేతలుగా భారత్ గెలుపుకు కారాకురాలైన మన తెలుగు తేజం, భద్రాద్రి జిల్లా వాసి గొంగడి త్రిష 3-15 మరియు 44 తో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అందుకోవడం చాలా సంతోషమని, ఎటువంటి ఒత్తిడి లేకుండా చాలా అవలీలగా భారత్ జట్టును గెలిపించడంపై ముఖ్య పాత్ర పోషించిందని, గెలుపు అనంతరం త్రిష తండ్రి రామ్ రెడ్డికి చరవాణి ద్వారా అభినందనలు తెలియజేయడం జరిగిందని, అనంతరం బాణాసంచా కాలుస్తూ కేక్ కట్ చేయడం జరిగింది..రామ్ రెడ్డి కూడా ఒక టెన్నిస్ క్రీడాకారుడుగా, తన పిల్లలకి క్రీడా స్ఫూర్తి నింపి దేశానికి గొప్ప పేరు తేవాలని తన కోరిక నెరవేరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్.వికే.ఏస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్, టేకుల సంతోష్ రెడ్డి, నరసింహ,చింతా నాగరాజు, సందుపట్ల శ్రీనివాస్ రెడ్డి, నాదెళ్ల రవి కుమార్ , రవీందర్ రెడ్డి , బాల కృష్ణ రెడ్డి ,భాస్కర్, కబీర్, వంశీ, మనోజ్, విగ్నేష్ , రామ్మోహన్ రెడ్డి పాల్వంచ టెన్నిస్ అసోసియేషన్ యువ క్రీడాకారులు పాల్గొన్నారు.

## రాగినేడు శ్రీ నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా జరిగిన అక్షరాభ్యాసాలుబి స్వామివారికి ప్రత్యేక పూజలు



**పెద్దపల్లి రూరల్ ఫిబ్రవరి 3 అక్షరం న్యూస్**
వసంత పంచమి పురస్కరించుకొని పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలో స్వయంభు నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా జరిగింది. రాగినేడు గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన సుమారు 200 మంది ప్రజలు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వసంత పంచమి పర్వ దినోత్సవం సందర్భంగా సుమారు 50 మంది చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పక్షాన కోలేటి శ్రీనివాస్ పార్వతి దేవి అమ్మవారికి పుస్తెలు, మట్టెలు, గాజులు, నూతన వస్త్రాలను అందజేశారు.. ఈ కార్యక్రమంలో కోలేటి శ్రీనివాస్ దంపతులతో పాటు ఆలయ భూ దాతలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మిర్చి క్వింటాకు కు కనీస ధర

## ఇరవై వేల రూపాయలు ప్రకటించాలి...





**నాఫెడ్, మార్క్ ఫెడ్ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కొనుగోలు చేయాలి..**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్)**
ఖమ్మం:- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మిర్చి క్వింటాళ్ల కు ఇరవై వేల రూపాయలు కనీస ధర నిర్ణయం చేసి నా ఫెడ్, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్,బొంతు రాంబాబు, డిమాండ్ చేశారు.సోమవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం మిర్చి మార్కెట్ సందర్శించి మిర్చి రైతుల నుంచి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రాంబాబు, రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో మిర్చి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు.కనీస ధర క్వింటాలుకు ఇరవై వేల రూపాయలు నిర్ణయం చేసి ప్రభుత్వ కొనుగోలు చేయాలి అని అన్నారు,. తెలంగాణ రాష్ట్రం లో మిర్చి సాగు చేస్తున్న రైతులకు తామర పురుగు తెగుళ్ల తీవ్ర నష్టం చేస్తుంటే మరొకవైపున సగానికి పైగా తగ్గిన మిర్చి ధర రైతులను ఆర్థికంగా కుంగ తీస్తుంది అన్నారు ,2023 జనవరి సీజన్లో 25 వేల రూపాయల ధర పలికిన మిర్చి 2024 జనవరిలో 19వేలకు 2025 జనవరిలో 12 13 వేల రూపాయలకు తగ్గిపోయి సగం ధర కూడా మార్కెట్లో రైతులకు లభించడం లేదని భారీ పెట్టుబడులతో వ్యవసాయం చేసిన మిర్చి రైతులకు అప్పుల భారం పెరిగి ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నారు తెలంగాణ రాష్ట్రంలో 4 లక్షల ఎకరాల విస్తీర్ణం నుంచి 2,34,000 ఎకరాలకు విస్తీర్ణం పడిపోయి అందులో30- 40 శాతం పంట తెగుళ్లతో దెబ్బతిన్న 60 -70శాతం పంట విస్తీర్ణం లో దిగుబడి వచ్చిన కనీస ధర లభించక రైతుల లక్షల రూపాయలు నష్టపోతున్నారు అని అన్నారు. అంతర్జాతీయ ఎగుమతి లేదు అనే పేరుతో గత రెండు సంవత్సరాల నుంచి పడిన పంట కోల్డ్ స్టోరేజ్ లో ములుగుతుందని మిర్చి రైతుల ఆదుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మార్కెట్ సంస్థల ద్వారా క్వింటాల్ 20000 రూపాయలు కనీస ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా ఖమ్మం మార్కెట్ ఛైర్మన్, హనమంతరావు, వైస్ చైర్మన్ తల్లాడ లను కలిసి మార్కెట్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా , జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


## వాస్తవం నూతన క్యాలండర్ ఆవిష్కరించిన రామగిరి ఎస్ ఐ.




**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 03 అక్షరం న్యూస్:**
రామగిరి మండలంలో "వాస్తవం" దినపత్రిక నూత న సంవత్సర 2025 క్యాలెండర్ ను రామగిరి ఎస్ ఐ పెట్టం. చంద్రకుమార్ చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాస్తవం పేరుతో వాస్తవాలను నిర్భయంగా ప్రచురితం చేసి ప్రజల మన్ననలు పొందుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ సమస్యలపై నిజాన్ని నిర్భయంగా వెలికి తీసి ఎన్నో వార్తా కథనాలతో వాస్తవం దినపత్రిక అనతికాలంలోనే ప్రజాదరణ పొందిందని అన్నారు. వాస్తవం యాజమాన్యం, రిపోర్టర్లు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం, అధికారులకి నాయకుల దృష్టికి తీసుకెళ్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న యాజమాన్యానికి, విలేకరులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజేఎఫ్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు,వాస్తవం జిల్లా ప్రతినిధి కన్నూరి రాజు,డిజేఎఫ్ జిల్లా కోశాధికారి,మంథని ఆర్ సి పెయ్యాల రమేష్, రామగిరి మండల రిపోర్టర్ ఏకు రవీంద్ర పాల్గొన్నారు.

## కేటీపిఎస్ 7వ దశ ఇంచార్జ్ చీఫ్ ఇంజనీర్ గ బాధ్యతలు చేపట్టిన కె. శ్రీనివాస్ బాబు

### చీఫ్ ఇంజనీర్ ను సన్మానించి టీఆర్. వికే.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి: చారుగుండ్ల రమేష్



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.03/అక్షరం న్యూస్:**
కేటీపిఎస్ 7వ దశ ఇంచార్జ్ చీఫ్ ఇంజనీర్ గా బాధ్యతలు చేపట్టిన కె.శ్రీనివాస్ బాబు ను. తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం (టీఆర్.వికే.ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ ఆధ్వర్యంలో కేటీపిఎస్ 7వ దశ ఇంచార్జ్ చీఫ్ ఇంజనీర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన కె.శ్రీనివాస్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చములు అందజేసి అభినందనలు తెలియజేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో కేటీపిఎస్ 7వ దశ రీజనల్ అధ్యక్ష, కార్యదర్శులు దెంచనాల రాంబాబు, ముత్యాల రాంబాబు, జెన్కో నాయకులు ధర్మపురి నాగేశ్వరరావు, ఎం.డి.అమీన్, సల్లం పరమేష్, ఎస్కే మల్సూర్, రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారం దాసు వెంకటేశ్వర్లు, రీజినల్ వైస్ ప్రెసిడెంట్స్ రషీదాబాను, మేరెడ్డి వేమారెడ్డి రీజనల్ ట్రెజరర్ అచ్చుకోటిలింగం ఆర్టిజన్ నాయకులు జగదీష్ ,అనిగంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి.....




## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ ప్రతిరోజు రోడ్లను శుభ్రం చేయడం, చెత్త సేకరణ పక్కాగా జరగాలి.. ప్రాధాన్యత క్రమంలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలి.. సతుపల్లి, మధిర, వైరా పట్టణాల మునిసిపాలిటీల పని తీరుపై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి జనవరి/ 3 (అక్షరంన్యూస్)**

జిల్లాలోని పట్టణాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి.శ్రీజ అధికారులకు సూచించారు.సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సతుపల్లి, మధిర, వైరా పట్టణాల మున్సిపాలిటీల పని తీరుపై అధికారులతో సమీక్షించారు.మున్సిపాలిటీలలో ఆస్తి పన్నుల వసూలు, చేపట్టిన అభివృద్ధి పనులు, పచ్చదనం, త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, టౌన్ ప్లానింగ్ వంటి పలు విభాగాలపై అదనపు కలెక్టర్ వివరాలను తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,లి పట్టణంలో పారిశుధ్య నిర్వహణపై అధిక ప్రాధాన్యత కల్పించాలని, రోడ్లను శుభ్రంగా ఉంచాలని, రోడ్లపై ఎక్కడ చెత్తా చెదారం, ప్లాస్టిక్ ఉండడానికి వీలు లేదని అన్నారు. పట్టణంలోని ప్రతి వార్డుకు చెత్త నిర్వహణ కోసం ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని, అక్కడ అవసరాలకు అనుగుణంగా సిబ్బంది, అవసరమైన వాహనాలు, యంత్రాలు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. పట్టణంలో ప్రతి రోజు చెత్త సేకరణ జరగాలని, చెత్త సేకరణ కోసం కాలనీలను విభజించుకొని, ఎక్కడ ఏ సమయంలో సేకరిస్తామో నిర్దిష్టమైన వివరాలు అందుబాటులో ఉండాలని అన్నారు. రోజు రోడ్లను శుభ్రం చేయాలని, పారిశుధ్య సిబ్బంది పూర్తి స్థాయిలో విధులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, వారి పని తీరును ప్రతి రోజు పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. చెత్త వాహనాలకు జిపిఎస్ ట్రాకర్ ఏర్పాటు చేసి వాటి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పట్టణాలలో ప్రజల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రజల ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించే విధంగా వ్యవస్థ సిద్ధం చేసుకోవాలని అన్నారు. మున్సిపాలిటీలో ఆస్తి పన్నుల వసూలు సమీక్షించుకొని వంద శాతం పన్ను వసూలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మున్సిపాలిటీలో ఇప్పటివరకు ఎంత పన్ను వసూలు జరిగింది, గత సంవత్సరం కంటే పెరిగిందా తగ్గిందా, పెండింగ్ ఉండటానికి గల కారణాలు, వాటి వసూళ్లకు చేపట్టే చర్యల గురించి చర్చించి అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. మున్సిపాలిటీ లలో చేపట్టిన రోడ్డు విస్తరణ, డ్రైయిన్ల నిర్మాణం, జంక్షన్ ల అభివృద్ధి వంటి అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.మున్సిపాలిటీలో మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాకు సంబంధించి సరఫరాలో ఉన్న సమస్యలను ముందుగా గుర్తించి రాబోయే వేసవికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో వైరా, సత్తుపల్లి, మధిర మునిసిపల్ కమిషనర్ లు వేణు, సంపత్ కుమార్, నర్సింహ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో గొర్రెల పెంపకం దారుల సమస్యలపై మంత్రి పొంగులేటిశ్రీనివాసరెడ్డి కి వినతి ..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్)**

అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో కురుమ యాదవుల, గొర్రెల పెంపకం దార్ల సమస్యలపై తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, జిల్లా యాదవ ఉద్యోగుల అధ్యక్షులు దుబాకుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవ సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ప్రకటించినట్లుగా గొర్రెల పెంపకం దారులకు నగదు బదిలీ చేయాలని, యాదవులకు చట్టసభలలో జిల్లా రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలని, రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో యాదవులకు సముచితమైన ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఆ ప్రకటించాలని, ఎన్సీడీసీ స్కీమును పునరుద్ధరించాలని, గత ప్రభుత్వం ఎస్ ఆర్ డి పి పథకాన్ని రెండో విడత ఇస్తానని ఇవ్వకుండా మోసం చేసిందని, ఆగిపోయిన వారికి స్కీమును కొనసాగించాలని, కార్పొరేషన్ పరిధిలోని విలీన గ్రామాలకు గొర్రెలకు బదులు పాడి గేదెలు మంజూరు చేయాలని , తదితర సమస్యలపై మంత్రి కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి అతి తొందరలో సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేతుల నాగేశ్వరరావు మొరి మేకల కోటయ్య కనక బండి విజయలక్ష్మి బమ్మిడి శ్రీనివాస్, నన్నే బోయిన పద్మ,, తుప్పాత్ రవికుమార్ కురుమ, ముత్తయ్య కురుమ, గజ్జి సూరిబాబు యాదవ్ అంగడాల నరసింహారావు, మంద నాగేశ్వరరావు జాల నరసింహారావు పొదిలి సతీష్ బండారు ప్రభాకర్, వాకదాని కోటేశ్వరరావు బొల్లి కొమరయ్య జోనబోయిన పాపయ్య, పొదిలి భూపతి తోడేటి లింగరాజు మారుతి ఎట్టయ్య, కాసు మల్లేష్ మేడిదల మల్లేష్ రాగం బాబురావు, సత్తి వెంకన్న మెండే వెంకటేష్, రాధాకృష్ణ యాదవ్, తదితర యాదవ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో

## మండల స్థాయి అధికారులతో పోస్టర్ ఆవిష్కరణ....



**ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి తల్లాడ 3 (అక్షరంన్యూస్)**

తల్లాడ తహశీల్దార్ కార్యాలయం నందు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం గురించి మండల స్థాయి అధికారులతో టాస్క్ ఫోర్స్ మీటింగ్ తహసిల్దార్ జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రత్న మనోహర్ మాట్లాడుతూ...ఈనెల 10వ తేదీన ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసులో పిల్లలందరికీ అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలలు నందు అదేవిధంగా అంగనవాడి కేంద్రాలలో ఈ యొక్క నులిపురుగులు మాత్రలను మ్రింగించడం జరుగుతున్నది. కావున విద్యార్థుల తల్లిదండ్రులందరూ తమ యొక్క పిల్లలను ఫిబ్రవరి 10వ తేదీన తప్పకుండా పాఠశాలలకు పంపించి ఈ యొక్క నులిపురుగులు మాత్రలను మింగే విధంగా చూడగలరని నిర్ణయించారు .ఈ సమావేశంలో వైద్యాధికారి డాక్టర్ ఐ రత్న మనోహర్, మండల అభివృద్ధి అధికారి చంద్రమౌళి , ఐ సి డి ఎస్ ఏ సి డి పి ఓ, సెర్ప్ ఏపీ ఏమో, ఎంపీడీవో ఆఫీస్ సూపర్నెంట్ వాణిశ్రీ ,సిహెచ్ఓ భాస్కర్ హెల్త్ సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు, వెయ్యిల గొంతుల సంస్కృతిక మహా ప్రదర్శనను విజయవంతం చేయాలి

## జిల్లా మాదిగ ఉద్యోగుల నాయకుడు తుప్పలి ఆనంద్ కుమార్

**వికారాబాద్, ఫిబ్రవరి 03,అక్షరం న్యూస్ :**



ఈనెల ఫిబ్రవరి 7వ తారీకు నాడు జరిగే మాదిగల సాంస్కృతిక డప్పుల ప్రదర్శనను ఎల్బీ స్టేడియం నుండి నెక్లెస్ రోడ్ లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు లక్షలాదిమంది మాదిగ బిడ్డలు తరలి రావాలని ఇట్టి కార్యక్రమం కు మాదిగ ఉద్యోగులను ముందుండి నడిపించడం జరుగుతుంది మేలుకోండి జాతి ప్రయోజనం కోసం కదలిరండి. హైదరాబాద్ నగరంలో జరగనున్న లక్షల డబ్బుల గొంతుకల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున పార్టీలకు అదేవిధంగా సంఘాలకు అతీతంగా విజయవంతం చేయాలని మాదిగ సామాజిక వర్గ యువకులకు ఉద్యోగస్తులకు పిలుపునిస్తున్నట్లు తుప్పరి ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. 30 సంవత్సరాల ఏండ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఎస్సీ వర్గీకరణ సాధ్యం కానున్న తరుణంలో ప్రతి ఒక్క మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఆ విజయంలో పాలు పంచుకోవాలని మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ కు మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరూ వేసుకొని కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు ఎలాంటి ప్రలోభాలకు పదవులకు లొంగకుండా వర్గీకరణ ఏకైక లక్ష్యంగా అనేక ఆటుపోట్లు ఎదుర్కొని ఉద్యమాన్ని స్థాయికి తీసుకువచ్చిన ఘనత కృష్ణన్న కె దక్కుతుందని అలాంటి వ్యక్తికి మనమంతా బాసటగా నిలవాలని తెలిపారు. జై మాదిగ. జై జై మాదిగ జిల్లా మాదిగల ఉద్యోగుల సంఘం ప్రతినిధి తుప్పలి ఆనంద్ కుమార్ పేర్కొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -03(అక్షరం న్యూస్ )**

నిరుపేద మృతుడి కుటుంబానికి దాతలు ఆర్థిక సాయం అందజేశారు. ముస్తాబాద్ మండల కెనడానికి చెందిన బిట్ల సంతోష్ అనే నేత కార్మికుడు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు మండల కేంద్రం కు చెందిన పలువురు పేదరికంతో ఇబ్బందులు పడుతున్న మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబం కు రు,10000వేల ఆర్థిక సాయం అంద చేశారు అందచేసిన వారిలో ఎండీ సర్వర్ పాషాఏద్దండి నరసింహారెడ్డి. బండారి రమేష్. కొండాపూర్ రాజు సేట్, శ్రీనివాస ఇండస్ట్రీస్, కుంభాల యాదగిరి రెడ్డి ,గుర్రాల శ్రీనివాస్ రెడ్డి దీటి ఎల్లం లు అందచేశారు అల్లం లక్ష్మణ్, 25 కిలోల బియ్యం ఆ కుటుంబానికి అందచేశారు ఈ కార్యక్రమం లో మాజీ కో అప్షన్ మెంబర్ అన్వర్ మాజీ పట్టణ అధ్యక్షుడు గూడూరి భరత్, ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షులు పాల్గొన్నారు,

# బడ్జెట్‌లో అన్యాయంపై కాంగ్రెస్ నిరసన కార్యక్రమం లో పాల్గొన్నా ముస్తాబాద్ కాంగ్రెస్ శ్రేణులు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -03(అక్షరం న్యూస్ )**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం చేసిందని ముస్తాబాద్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, ఏళ్ల బాల్ రెడ్డి మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లో పట్టణ అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలోముస్తాబాద్ కాంగ్రెస్ శ్రేణుల తో కలసి ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం నుంచి రూ.26 వేల కోట్ల పన్ను కడుతున్నా కేంద్ర ప్రభు త్వం కపట ప్రేమ చూపిస్తుందని విమర్శించారు. పదేళ్ళ బీఆర్ఎస్ పాలనలో మోదీతో చెట్టాపట్టా లేసుకుని తిరిగినా తెలంగాణకు నిధులు కేటాయిం చడంలో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిందన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు, 8మంది ఎంపీలు ఉన్నా తెలంగాణకు నిధులు తీసుకురాలేదని, తెలంగాణకు బీజేపీ గుం డుసున్నా ఇచ్చిందన్నారురాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర అన్యాయం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని గుర్తించకపోవడం బాధాకరమన్నారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు

# గుడిసెలో శతాధిక వృద్ధురాలికి విజయవంతంగా శస్త్ర చికిత్స



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)ఫిబ్రవరి 03 :**

గుడిసెను అపరేషన్ థియేటర్ గా మలచుకుని జనగామ పట్టణానికి చెందిన డా,కల్నల్ మాచర్ల బిక్షపతి శతాధిక వృద్ధురాలికి విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించిన సంఘటన మండలంలోని గబ్బెట గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గబ్బెట గ్రామానికి చెందిన జిట్టబోయిన పాపమ్మ అనే శతాధిక వృద్ధురాలి కాలు విరిగి బొబ్బలు ఏర్పాడ్డాయి. దీంతో సమాచారం తెలుసుకున్న డాక్టర్ కల్నల్ బిక్షపతి వృద్ధురాలు నివాసముంటున్న గుడిసె ను అపరేషన్ థియేటర్ గా మలచుకుని విజయవంతంగా శస్త్ర చికిత్సను నిర్వహించి కాలుపై ఏర్పడిన బొబ్బలను తొలగించి లగైన వైద్యం అందించడంతో వృద్ధురాలి ఆరోగ్యం కుదుటపడింది, దీంతో వృద్ధురాలి కుటుంబ సభ్యులతో పాటు ముదిరాజ్ ఘం నాయకులు డాక్టర్ బిక్షపతిని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకు లు సానబోయిన రాంప్రసాద్, కట్లా సదానందం, పెండల కొమురయ్య, నర్సయ్య, మల్లయ్య, శ్రీనివాస్, సోమయ్య, నర్సింహులు, అంజయ్య పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వసంత పంచమి





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -03(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండల కేంద్రం తో పాటు అన్ని పాఠశాల లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.వివిధ పాఠశాలల్లో, సరస్వతి దేవి అమ్మవారికి విశేష పూజాదికాలు నిర్వహించారు. అనంతరం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించేలా సరస్వతీ అమ్మవారి కటాక్షం ఉండాలని కోరుతూ ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన భజనలు ఆకట్టుకున్నాయి. ఇక్కడ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారుచిన్నారుల అక్షర విద్యాభ్యాసానికి శుభప్రదమైన రోజు కావడంతో తమ పిల్లలతో తల్లిదండ్రులు ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సింగరేణిలో రిటైర్మెంట్ అయిన కార్మికులకు బెనిఫిట్స్ ను త్వరగా ఇచ్చే విధంగా చూడాలని జనరల్ మేనేజర్ సాలెం రాజుకు ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మెమోరండం...



భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం / ఫిబ్రవరి 3 / అక్షరం న్యూస్ –
సింగరేణి సంస్థలో రిటైర్మెంట్ అయిన కార్మికులకు రిటైర్మెంట్ అనంతరం వచ్చే బెనిఫిట్స్ ను త్వరగా ఇచ్చే విధంగా చూడాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సాలెం రాజుకు ఐ ఎన్ టి యు సి కొత్తగూడం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మెమోరండం ఇవ్వడం జరిగింది.సింగరేణి సంస్థలో రిటైర్మెంట్ అయినా ఉద్యోగులకు, రిటైర్మెంట్ అనంతరం అందాల్సిన బెనిఫిట్స్ ఇవ్వడంలో చాలా జాప్యం జరుగుతున్నది, దీనివల్ల వారు ఆఫీసుల చుట్టూ తిరిగి ఇబ్బందులకు గురవుతున్నారు, సమయానికి మెడికల్ కార్డు లేక అనారోగ్యంతో ఉన్నప్పుడు వారు ఇబ్బం ది పడుతున్నారు, కావున వారికి త్వరితగతి న బెనిఫిట్స్, మరియు మెడికల్ కార్డు త్వరగా ఇప్పించే విధంగా చూడాలని, రిటైర్మెంట్ కార్మికులకు పెరిగిన రివైజ్డ్ పెన్షన్ తోపాటు, ఏరియర్స్ కూడా వెంటనే కట్టి ఇవ్వాలని కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి యూనియన్ ద్వారా డిమాండ్ చేస్తున్నామని , ఈ సమస్యను ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక ప్రసాద్ దృష్టికి తీసుకెళ్తామని రజాక్ తెలిపారు. జీఎం శాలెం రాజు సానుకూలంగా స్పందిస్తూ అన్ని పనులను త్వరగా అయ్యే విధంగా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ముక్కపాటివెంకటేశ్వరరావు, శివకేశవులు, పీఏ మూర్తి, ఐ ఎన్ టి యుసి నాయకులు ఎస్.కె గౌస్ ,భూటిక రాజేశ్వరరావు, రావి నాగేశ్వరావు, జిదుల రాజేశ్వరరావు, సకినాల సమ్మయ్య, పోచం శ్రీనివాస్ ,మల్లారం కొమరయ్య, రామారావు,చెన్న కేశవరావు, నాగార్జున,విప్లవ రెడ్డి, కాసర్ల సమ్మయ్య, చిలుక రాజయ్య, సిహెచ్ కుమార్ స్వామి, సత్తార్ భాష, సాగర్, కలవల శ్రీనివాస్, మురళి, సీతారామరాజు, కుమార్, రహీం, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బాసర దేవస్థానంలో ముత్తారం మండలం బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు మనువడు మనవరాళ్ల అక్షరాభ్యాసం...



పెద్దపెల్లి జిల్లా/ ముత్తారం/ ఫిబ్రవరి 3( అక్షరం న్యూస్): ముత్తారం మండలం బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు చల్ల సమ్మయ్య పటేల్ బాసర దేవస్థానంలో మాఘమాసం శు క్లపక్షం పంచమితిథి రోజున వేదమాత శ్రీ సరస్వతి దేవి ఆవిర్భావ దినోత్సవం వసంత పంచమి సందర్భంగా తన కుటుంబ సభ్యులతో కలసి వేద పండితులచే ప్రత్యేక పూజలు జరిపించి తన మనవడు శ్రీ మహాన్, మనవరాలు సహస్ర శ్రీ లకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. వసంత పంచమి పర్వదినాన సమస్త విద్యార్థిని విద్యార్థులకు చదువుల తల్లి సరస్వతీ మాత కటాక్షం కలిగి ఉత్తమ ప్రతిభను కనబరచాలని భక్తిశ్రద్ధలతో ఆయన పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి సతీమణి స్వరూప కుమారుడు సాగర్ పటేల్ ,కోడలు శృతి, బావమరిది రాగుల రవి పటేల్ ,ఇతర బంధువులు పాల్గొన్నారు .

## 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 లో పతకాలు సాధించిన జిల్లా పోలీస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పి రోహిత్ రాజు ఐపిఎస్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / కొత్తగూడెం / ఫిబ్రవరి 3/ అక్షరం న్యూస్ –
కరీంనగర్లో జరిగిన 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్–2025 జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు జరిగిన ఈ క్రీడల్లో జిల్లాకి చెందిన క్రీడాకారులు 05 బంగారు పతకాలు, 01–రజత మరియు 08–కాంస్యం పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ని జిల్లా ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ .. జిల్లా, జోనల్ స్థాయిలో ఉత్తిమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించినందుకు ముందుగా క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తిని కనబరుస్తూ రాబోయే రోజుల్లో జాతీయస్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం బతకాలి గెలుచుకున్న క్రీడాకారులకు ప్రోత్సాహక నగదును కూడా జిల్లా ఎస్పీ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, హెూంగార్డ్స్ ఇంచార్జ్ ఆర్ఐ నరసింహారావు, ఎంటిఓ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వేలగొంతులు:లక్షడప్పులు పోస్టర్ ఆవిష్కరణ



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/జనవరి 3/అక్షరం: ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఈనె ల 7న మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హై దరాబాదులో నిర్వహించే వేల గొంతులు ల క్ష డప్పులు మహా ప్రదర్శన పోస్టర్ ను సో మవారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ఎం ఆర్పిఎస్ నాయకుడు కంతి పద్మారావు ఆ ధ్వర్యంలో ఆవిష్కరించారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి మాదిగలు మాదిగ ఒప్పుకోలాలు డప్పులు సంకకు వేసుకొని భారీగా తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని పి లుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఎంఆర్పి ఎస్ మండల అధ్యక్షుడు శివానందం మాది గ సంగతి పోచయ్య మాదిగ నరేష్ మాదిగ సాయిబాబా సాయిలు పోచయ్య పాల్గొన్నారు.

## రామగుండం రిక్రియేషన్ క్లబ్లో ప్రతి మహిళ చెస్ క్యారం ఆడుతూ కనిపించాలి...

- సాధారణ మనుషులకు కూడా సభ్యత్వం ఇవ్వండి... ఎమ్మెల్యే



కొత్తగా ఏర్పాటు చేసిన రామగుండం రిక్రియేషన్ క్లబ్ ను సోమవారం రాత్రి కాశి పల్లి లోని శ్రీమయి కన్వెన్షన్ హాల్లో రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ప్రారంభించారు. ఈ సమావేశానికి క్లబ్ అధ్యక్షుడు బల్మూరి అమరేందర్రావు అధ్యక్షత వహించగా కార్యదర్శి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు విక్రమసింహారావు మెడ చక్రపాణి అంజయ్య తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం శాసనసభ్యులు మక్కా సింగ్ చేతుల మీదుగా ఆరుగురు పేద విద్యార్థిని విద్యార్థులకు సైకిల్ బహుకరించారు 40 మంది చదువులో రాణిస్తున్న బాలికలకు పుస్తక సామాగ్రి డైరీ అందజేశారు. అనంతరం మక్కాన్సింగ్ మాట్లాడుతూ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు అయితే క్లబ్ లో ప్రతి వారు సభ్యులుగా చేరి తమ విశ్రాంతి సమయంలో ఆటపాటలతో గడపాలని క్లబ్బులో అందరూ చేరాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం క్లబ్ సభ్యులు ఆయనకు సత్కారం చేశారు క్లబ్ సభ్యత్వాన్ని అందజేశారు.

## ఐ ఎన్ టియు సి నేత నరసింహారెడ్డికి కాంట్రాక్ట్ వర్కర్స్ సత్కారం



రామగిరి ఫిబ్రవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్
ఆర్ జి త్రీ ఏరియా లోని. ఐ ఎన్ టి యు సి శ్రీ బాధ భవన్లో. మొదటిసారిగా విచ్చేసిన పెద్దలు గౌరవనీయులు నరసింహారెడ్డి కి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ జి త్రీ కాంటాక్ట్ వర్కర్స్ ఇంచార్జ్ ఉడుత శంకర్ యాదవ్ ఐఎన్టిసి కాంటాక్ట్ కార్మికుల జిల్లా జెండర్ సెక్రెటరీ బండ కిరణ్ రెడ్డి శాలువతో సన్మానం చేయడం జరిగింది నరసింహారెడ్డి గారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు మెరుగైన జీతాల కోసం రెండు మూడు నెలల్లో తీపి కబురు వింటారని చెప్పడం జరిగింది సార్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు జరిగింది ఈ కార్యక్రమంలో అర్జిత్రి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి రామారావు గారు మడ్డి రాజకుమార్ గారు పిట్ సెక్రెటరీ కిషన్నయ్య గారు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## అడ్డగుంటపల్లిలో సాయికుమార్ బాక్స్ క్రికెట్ ప్రారంభం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
ఎన్.టి.ఆర్ నగర్ అడ్డగుంట పల్లి లో సోమ వారం సాయి కుమార్ బాక్స్ క్రికెట్ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ప్రారంభించారు. క్రికెట్ కోచింగ్ క్యాంపు నిర్వాహక్కుని తల్లితో ఎమ్మెల్యే రిబ్బన్ చేసి అనంతరం ఆయన క్రికెట్ ఆడారు. గోదావరిఖనిలో మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేసిన ఈ ఇన్బాక్స్ క్రికెట్ క్రీడాకారులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఇలాంటి వినుగుతున్న కోచింగ్ క్యాంపులు రామగుండంలో మరిన్ని రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మనాలి టాకు ర్ మహంకాళి స్వామి పాత పెల్లి ఎల్లయ్య మారెల్లి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురం ఎస్సీ కాలనీలో లక్ష డప్పులు - వేల గొంతుకలు కార్యక్రమ గోడ పత్రిక ఆవిష్కరణ..




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ఫిబ్రవరితల్లాడ 3 (అక్షరంన్యూస్)
ఈనెల ఏడో తేదీ హైదరాబాదులో ఎస్సీ వర్గీకరణలో భాగంగా మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే లక్ష డప్పులు– వేల గొంతుకలు కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను ఖమ్మం జిల్లా తల్లాడ మండల పరిధిలోని నారాయణపురం ఎస్సీ కాలనీ వారు సోమవారం సాయంత్రం ఆవిష్కరించారు.. ఎస్సీ వర్గీకరణను వెంటనే చేయాలని.. మందకృష్ణ మాదిగ నాయకత్వం వర్ధిల్లాలంటూ ఓరెత్తిన నినాదాలు చేశారు.. నారాయణపురం ఎస్సీ కాలనీ అంతా గత పది రోజులుగా ప్రతి ఒక్కరూ డప్పు చేతబూని డప్పు శబ్దాలతో కాలనీవాసులను చైతన్య పరుస్తున్నారు.. యువకులు పెద్దలు అనే తారతమ్యం లేకుండా సమిష్టిగా ఫిబ్రవరి 7 హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించి కార్యాచరణ రూపొందించి కాలనీ నుండి పెద్ద ఎత్తున జన సమీకరణకు సిద్ధమయ్యారు.. బస్సులు, పలు వాహనాల ద్వారా లక్ష డప్పులు– వేల గొంతులు కార్యక్రమానికి తరలి వెళ్లేందుకు కార్యాచరణను సిద్ధం చేశారు..ఈ సందర్భంగా ఉద్యోగస్తులు గ్రామ పెద్దలు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడంలో పలు సేవా కార్యక్రమాల్లో యువత ఆధ్వర్యంలో పాల్గొంటూ జాతి కోసం కృషి చేస్తున్న
యువతను అభినందించారు. అదేవిధంగా :.. యువతకు అండదండగా ఉంటూ ప్రతి సేవా కార్యక్రమంలో యువతను ముందుకు తీసుకెళుతున్న ఉద్యోగస్తులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగస్తులు, గ్రామ పెద్దలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సరస్వతి శిశు మందిర్ లో అత్యంత వైభవంగా అక్షరాభ్యాసం



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఫిబ్రవరి 3/ అక్షరం న్యూస్ : పట్టణంలోని కూనవరం రోడ్డులో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆవాస విద్యాలయంలో వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం అత్యంత వైభవంగా నిర్వహించినారు. మాఘసుద్ధ పంచమి రోజున శ్రీ సరస్వతి మాత పుట్టినరోజు సందర్భంగా 82 మంది చిన్నారులు వారి తల్లిదండ్రులతో అక్షరభ్యాసం చేయించుకున్నారు. అమ్మవారికి అభిషేకము సరస్వతి హెూమం ఘనంగా నిర్వహించినారు. సుమారుగా 500 మంది పాల్గొన్నారు. చిన్నారుల ప్రదర్శనలు అతిథులను పిల్లల తల్లిదండ్రులు ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ప్రాంత సైక్షనిక ప్రముక్ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు, సరస్వతీ విద్యాపీఠం తెలంగాణ సైక్షనిక ప్రముక్ శ్రీ వాసవి, హైదరాబాద్ భాస్కర్ రావు, సిటీ కేబుల్ కోడూరు సత్యనారాయణ,మువ్వా తనయంతి, వరలక్ష్మి చైర్మన్ పౌల్రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్, కమలా రాజశేఖర్, అన్నపూర్ణ, లలిత, రాజ శ్రీనివాస్, ముఖ్యఅతిథిగా రమాదేవి ఎంఈఓ, ఆవుల సుబ్బారావు, ఎం,గీత తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి పట్టణవాసులకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు

**దేశంలోనేఅత్యధికయూనిట్లనుతలసేమి యాచిన్నారులకుఅందజేసినసంస్థగా ఐ వి ఎఫ్ కు గుర్తింపు**

**2306 యూనిట్ల రక్తాన్ని సేకరించినసంస్థ**

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి3/ అక్షరంన్యూస్: కామారెడ్డి రక్తదాతల సమూ హంఇంటర్నేషనల్ వైశ్యఫెడరేషన్ ఐవిఎఫ్ లకు భారతదేశంలోని ప్రతిష్టాత్మకమైన ఇం డియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కింది సంవత్సర కాలంలో తలసేమియావ్యాధితో బాధపడుతున్న చిన్నారులకోసం 22 మెగా రక్తదాన శిబిరాలనునిర్వహించి2306యూ నిట్ల రక్తాన్ని సేకరించి అవార్డును సొంతం చేసుకున్నారు అవార్డు సొంతం చేసుకున్న వారిలో ఎల్లారెడ్డి పట్టణవాసులు తాడ్వా యి మండల కేంద్రంలోని సంగోజివాడిలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న మొహమ్మద్ జమీల్ అహ్మద్ ఎల్లారెడ్డి ము న్సిపల్ కేంద్రంలోని గండిమాసానిపేటలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న పర్శ వెంకటరమణ ఉన్నారుతలసేమియా చిన్నారుల ప్రాణాలను






కాపాడాలనే ఉద్దే శంతో ఈ కార్యక్రమాన్నిచేపట్టి

దేశంలోనే సంవత్సరకాలంలో 2306యూనిట్ల రక్తాన్ని తలసేమియా చిన్నారులకోసం అందజేసి నఘనతనుసాధించిన మొట్టమొదటి సం స్థగాకామారెడ్డిరక్తదాతలసమూహం ఇంట ర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కు దక్కింది ఇప్ప టివరకు 4 వేల యూనిట్లకు పైగా రక్తాన్ని చిన్నారుల కోసం అందజేశారు ఈ సంద ర్భంగా కామారెడ్డి రక్తదాతల సమూహ వ్య వస్థాపకుడు డాక్టర్ బాలు డాక్టర్ వేద ప్రకా ష్ మాట్లాడుతూ ఇండియా బుక్ ఆఫ్ రికా ర్డ్స్ లో కామారెడ్డి జిల్లాకు చోటు దక్కడం సంతోషంగా ఉందని భవిష్యత్తులో మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహించి చిన్నారు ల ప్రాణాలను కాపాడుతామన్నారుఈ విజ యానికి సహకరించిన రక్తదాతలకు కళా శాలలయాజమా న్యాలకు స్వచ్ఛంద సంస్థ లకుమీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారుఅవార్డుఅందుకున్నవారిలో డాక్టర్ బాలుడాక్టర్ వేదప్రకాష్ జమీల్ అహ్మద్ వెంకటరమణ గంప ప్రసాద్ అనిల్ కుమార్ ఎర్రం చంద్రశేఖర్ వెంకటరమణ ఉన్నారు.

# పిడియస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సభలను జయప్రదం చేయాలని అరుణోదయ కళాకారుల డబ్బుల ప్రదర్శనలు

- **పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ**
- **రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్**




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 3/ అక్షరం న్యూస్ : ఫిబ్రవరి 4,5 తేదీలలో భద్రాచలం పట్టణంలో జరిగే పి డి యస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని భద్రాచలం పట్టణంలోని బస్టాండ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు కళ ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్నిచేజికించుకునేందుకు ప్రతిపక్షంలో ఉండి విద్యార్థుల తరపున గొంతు విప్పిన రేవంత్ రెడ్డి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ బలోపేతానికి ఏమాత్రం కృషి చేయడం లేదని అన్నారు. రాష్ట్రంలోని మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థులు గుర్తించాలని అన్నారు ఎందుకంటే రాష్ట్రంలో గురుకులాలలో వరుసగా ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు ప్రాణాలు కోల్పోతుంటే అత్యున్నత న్యాయస్థానమే మందలించే స్థితికి మన విద్యా వ్యవస్థ దిగజారిపోయిన స్థితిని ముఖ్యమంత్రి గుర్తించాలన్నారు. సంవత్సరాల తరబడి స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ 7500 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సంవత్సరం గడిచిన నేటికీ చెల్లించకపోవడం వల్ల పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు పెను భారంగా మారిందని వారు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న విశ్వవిద్యాలయాలలో, విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్,టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టు భర్తీ చేయడం వదిలేశారని విశ్వవిద్యాలయాలలో కనీసం సౌకర్యాలు లేకుండా నిర్లక్ష్యం వహిస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని గాలికి వదిలేశారన్నారు.రాష్ట్రంలో దేశంలో అందరికి సమానమైన,నాణ్యమైన ఉచిత విద్య సాధించడానికి పోరాడాలని అన్నారు.ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం ఉద్యోగ, ఉపాధి అవకాశాల సాధనకై పి డి యస్ యూ రాజీ లేని పోరాటాల నిర్వహిస్తున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నూతన ఒరవడితో ముందుకు సాగనున్నామని అన్నారు. ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం ఈనెల 4,5 తేదీలలో భద్రాచలంలో జరిగే పి డి యస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ, ప్రణాళిక రూపొందించుకొని విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళుతుందని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలలో సంస్కరణల పేరుతో తీసుకొస్తున్న ముసాయిదా ఫెడరల్ స్ఫూర్తి కి అత్యంత ప్రమాదకరమని అన్నారు. యూనివర్సిటీల వీసీల నియామకం కూడా కేంద్ర ప్రభుత్వమే చేపడుతూ ఉండటం రాజ్యాంగ వ్యతిరేకమని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం పేరుతో తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని అందుకు ఐక్య పోరాటాలు అవసరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలుకం వెంకటేష్ స్వయం రాము నూప వాసం బుచ్చిరాజు మడకం వీరస్వామి మిరప జయమ్మ అప్క లాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కృషి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 03 / అక్షరం న్యూస్ : ప్రతి ఒక్కరూ రక్తం ఇచ్చి సాటి మనిషి ప్రాణాన్ని కాపాడుకోవాలని కృషి ఫౌండేషన్ చైర్మెన్ రూపారెడ్డి అన్నారు. కృషి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మణికొండ పరిధిలోని భాగ్యలక్ష్మి కాలనీ కమ్యూనిటీ హాల్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిభిరం ఎర్రరక్త కణాలలో హిమోగ్లోబిన్ లోపంతో, రక్తహీనతతో, వారసత్వ రక్త రుగ్మత బాధిత తలసేమియా బాధిత పిల్లల సహాయం కొరకు తాను కూడా రక్తదానం చేయడమైందని ఫౌండేషన్ చైర్ పర్సన్ రూపా రెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో 34 వ పర్యాయం రక్తదానం చేసిన ఉప్పర కిరణ్ కుమార్ తో పాటు సంగం శ్రీకాంత్, రవి సాగర్, ఎల్లస్వామి, భాను చందర్, షేక్ ఆరీఫ్ తదితరులు రక్త దానం చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు నమ్రతా రెడ్డి, సీతారాం ధూళిపాళ, సీతారాం దాస్, భాగ్యలక్ష్మి కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు నాయుడు, డి.సుమ నళిని, అందె లక్ష్మణ్ రావు, ఉపేంద్ర నాథ్ రెడ్డి, దిలీప్ కక్కడ్ తదితరులు పాల్గొన్నారు. రక్తదానం చేసిన వారికి రక్త దాతలకు సర్టిఫికెట్లు అందజేశారు.

# వాడబలిజ సేవాసంఘం క్యాలెండరు ఆవిష్కరణ



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఫిబ్రవరి 3/ అక్షరం న్యూస్ : వాడబలిజ సేవాసంఘం క్యాలెండరు ఆవిష్కరణ భద్రాచలం లో ఎం యల్ ఏ క్యాలెండరు ఆవిష్కరణ. రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్ ఆధ్వర్యంలో ముఖ్య అతిధిగా తెల్లం వెంకట్రావు చేతులమిదిగా ఆవిష్కరణ జరిపి రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ వాడబలిజ కులం ఎంతో ఆర్ధికంగా వెనకబడి ఉన్నది మాకు కులానికి వచ్చే సదుపాయలు గౌర్నమెంట్ నుండి అందడం లేదు అని తెలియచేశారు అదేవిధంగా కొన్ని రాష్టాల వారికీ కులం సర్టిఫికెట్ ఇవ్వడం లేదు అన్నారు యం యల్ ఏ తెల్లం వెంకట్రావు స్పందించి మీకు వచ్చే సదుపాలయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీ యొక్క సమస్య ను పరిష్కరించే విదంగా చూస్తాను అని అన్నారు.. అదేవిదంగా వాజీడు మండల నూతన ఎన్నికైన కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లె దేనర్జ్రావు. వాడబలిజ సేవాసంఘం కోశాధికారి పానేం సురేష్. సన్మానం చేశారు ఈ కార్యక్రమం లో గగ్గూరి రమణయ్య. తోట మల్లిఖార్జునరావు. గార ఆనంద్ గగ్గూరి రమేష్ తోట ప్రశాంత్ బొల్లె ఆదినారాయణ అల్లి నరేష్ కొప్పుల నరసింహారావు ఎర్రవుల ప్రేమ్ గార సాంబాశివరావు గౌరారపు రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## సామాన్యులకు ఉపయోగం లేని, కార్పొరేట్లకు లాభం చేసే కేంద్ర బడ్జెట్

**సిపిఐ ఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బండారు శరత్ బాబు.**

**సిపిఎం ఆధ్వర్యంలో నిరసనగా 2025 బడ్జెట్ పత్రాలు దగ్ధం.**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 3/ అక్షరం న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యులకు, ఉద్యో గులకు, కార్మికులకు, రైతులకు ఏమాత్రం ఉపయోగం లేదని కేవలం కార్పొరేట్ వర్గాల వారికి మాత్రమే ఉపయోగపడుతుందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బండారు శరత్ బాబు అన్నారు. కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక అంబేద్కర్ సెంటర్లో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్లో ఎటువంటి నిధులు కేటాయించలేదని, తెలంగాణకు నిధులు కేటాయించకుండా మోడీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రాల పట్ల ఒకరకంగా, ప్రతిపక్ష పార్టీల పాలిత రాష్ట్రాల పట్ల మరొక రకంగా పక్షపాత ధోరణితో వ్యవహరిస్తుందని విమర్శించారు. పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట రామారావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు కోరాడ శ్రీనివాసరావు, కుంజ శ్రీనివాస్, చుక్క మాధవరావు, ఎం.వి.యస్ నారాయణ, డి సతీష్ కుమార్, మురళీకృష్ణ, చాట్ల శ్రీను, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుడే...సేవకుడై... ప్రజానాయకుడై నిలిచిన వేళ

- **సేవాభావానికి ప్రతీకగా నిలిచిన ఎమ్మెల్యే డా??.తెల్లం.**
- **ఆపదలో ఆపద్బాంధవుడిగా నిలిచిన నైజం.**
- **క్షతగాత్రులకు తానే అండగా నిలుస్తూ వైద్యశాలకు తరలించిన సహృణశీలి**
- **ఎమ్మెల్యే సేవాతీరుపై ప్రశంసిస్తున్న ప్రజానీకం.**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 3/ అక్షరం న్యూస్ : ఛత్తీస్'ఘడ్ ప్రాంతం నుండి చర్లవైపుగా వస్తున్న ఓ కుటుంబానికి ప్రమాదవుశాత్తు చర్ల సరిహద్దుల్లో టూ-వీలర్ మరియు మ్యాజిక్ ఎదురెదురుగా ఢీకొనడంతో అక్కడికక్కడే ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో, నియోజకవర్గ పర్యటన నిమిత్తం అటుగా వెళుతున్న భద్రాచలం శాసనసభ్యులు వెంటనే తమ వాహనాలను ఆపి క్షతగాత్రుల ఆరోగ్యస్థితిగతులను పరిశీలించి, తన వ్యక్తిగత సహాయకుల%ళి%గన్ మెన్ల%ి% సహకారంతో దగ్గర్లోని సత్యనారాయణపురం ( పభుత్వ వైద్యశాలకు తరలించేక్రమంలో స్వయంగా క్షతగాత్రులను మోసుకుంటూ అంబులెన్స్'లో ఎక్కించేందుకు కృషిచేస్తూ, అభాగ్యులకు ఆసరాగా, మానవీయ సహాయకులుగా నిలిచిన ప్రజావైద్యు లు...ప్రజా సేవకులు మన గౌరవ శాసనసభ్యులుడా??

**తెల్లం వెంకటరావు**



## ఐ టి డి ఏ లో సబ్సిడీ పథకాలను సకాలంలో ఆదివాసులకు అందించాలి .

**ఏ ఎస్పి డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లు దొర**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 3/ అక్షరం న్యూస్ : ఐటీడీఏ దర్బారు నందు ఆదివాసిల సమస్యలతో కూడిన వినతిపత్రం పిఓ కి సమర్పిస్తూ ఐటీడీఏ ద్వారా ఆదివాసులకు అందాల్సిన మౌలిక పథకాలు అందిపుచ్చుకోవడంలో ఆదివాసులు ఇంకా వెనుక బాటు తనానికే గురవుతున్నారని ఐటీడీఏ ద్వారా లబ్ధి పొందాల్సిన పథకాలు ఫలాలు లబ్ధి పొందడంలో విఫలమవుతున్నారని వాపోయారు అసలైన ఆదివాసులకు దక్కాల్సిన ఐటిడిఎ ఫలాలు నకిలీ ఎస్టీల పాలవుతున్నాయని కొందరు అధికారులు పూర్తిగా ఆదివాసులకు ఐ టి డి ఏ పథకాలు అందించడంలో నిర్లక్ష్యం జరుగుతుందని కనుక తమరి హాయంలో ఆయన ఉద్యోగ విషయంలో గాని విద్య విషయంలోగా మౌలిక పథకాల విషయంలో గాని నిజమైన ఆదివాసులకు పథకాలు అందేలా కృషి చేయాలని పిఓ గారిని కోరడమైనది అదేవిధంగా ఆదివాసులు సాగు చేస్తున్న పోడు భూములకు గాని నీటి సౌకర్యం లేని రెవెన్యూ భూములకు గాని గిరి వికాసం పథకం కింద పంట బోర్లు అందించి ఆ యొక్క సాగు పంటలకు నిరంధించాలని మనవి చేశారు అదేవిధంగా సాగు చేస్తున్న రెవెన్యూ భూములకు పట్టాగలిగిన పోడు భూములకు ఆదివాసి రైతులు పంట బోర్లు వేయించడానికి అనుమతి ఇవ్వాలని విన్నవించారు పిఓ సానుకూలంగా స్పందిస్తూ వీటన్నిటి సమస్యకి త్వరలోనే పది రోజుల్లోనే సమస్యలను పూర్తి చెయిస్తామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు డివిజన్ ప్రధాన కార్యదర్శి కొరస రామచంద్రయ్య కార్యదర్శి కోరం మురళి నరేష్ రామ్మూర్తి సర్వీస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ భూ కేటాయింపు అంశం మా దృష్టిలో ఉంది...

- **అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**
- **భూ బదలాయింపునకు మార్గాలను అన్వేషిస్తున్నాం. ..**
- **ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తాం..**
- **అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి.**
- **రాష్ట్రవ్యాప్త జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పాలసీ రూపొందించే పనిలో ఉన్నాం..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్)

ఖమ్మం: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు ఖమ్మం జిల్లాలోని మూడు ప్రధాన జర్నలిస్టు సంఘాలు, స్తంభాద్రి హౌసింగ్ సొసైటీ ప్రతినిధుల బృందం అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) శ్రీనివాసరెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసింది. ఖమ్మం నియోజకవర్గ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు మీద సుదీర్ఘంగా చర్చించింది. ప్రభుత్వ జీవోలు, సొసైటీ ఏర్పాటు, సుప్రీంకోర్టు తీర్పు వంటి అంశాలను ఈ సమావేశంలో జర్నలిస్టు బృందం ప్రతినిధులు అడిషనల్ కలెక్టర్ కు సవివరంగా తెలియజేశారు. రాష్ట్రవ్యాప్త జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలనే ప్రభుత్వ సంకల్పాన్ని అభినందిస్తూనే, త్వరితగతిన , మొదటి ప్రాధాన్యతలో ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని యూనియన్లు , సొసైటీ ప్రతినిదుల బృందం అడిషనల్ కలెక్టర్ ను కోరింది. రాష్ట్ర వ్యాప్త పాలసీ తో పాటు, ఖమ్మంలోని స్తంభాద్రి జర్నలిస్ట్ సొసైటీ అంశంలో కూడా న్యాయ నిపుణులతో సంప్రదించి ఒక నిర్ణయం తీసుకుంటామని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మూడు యూనియన్లు, హౌసింగ్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. స్తంభాద్రి జర్నలిస్ట్ సొసైటీ భూ కేటాయింపులకు, సుప్రీంకోర్టు తీర్పులకు సంబంధం లేదన్న జర్నలిస్టు ప్రతినిధుల బృందం వాదనను కూడా పరిగణలోకి తీసుకొని పరిశీలిస్తామని అడిషనల్ కలెక్టర్ తెలిపారు. స్తంభాద్రి సొసైటీకి భూమి బదలాయింపు జరిపే దశలో ప్రక్రియ నిలిచి ఉన్నదని , వెంటనే జిల్లా అధికారులు, ప్రభుత్వ పెద్దలతో చర్చించి సత్వరం పరిష్కరిస్తామని తెలిపారు. న్యాయ నిపుణుల సలహా, ప్రభుత్వ అనుమతితో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశాన్ని త్వరితగతన పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో టియుడబ్ల్యూజే (ఐ జే యు ) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు పల్లా కొండలరావు, టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా కార్యదర్శి చిర్రా రవికుమార్, స్తంభాద్రి సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, కోశాధికారి వెన్నబోయిన సాంబశివరావు, ఫెడరేషన్ నాయకులు రాము పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా ప్రమాద బాధితులను పరామర్శించిన బీపీ నాయక్

**ఇది ఘోర దుర్ఘటన, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థన: బీపీ నాయక్**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి /వైరా 3 (అక్షరంన్యూస్ )

బోనకల్/ఖమ్మం: ఇటీవల ప్రమాదవశాస్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో యార్లగడ్డ వరమ్మ మరణించడం అత్యంత బాధాకరం. అట్లాగే ఈ ప్రమాదంలో గాయపడి జీవచ్ఛవంలా పడి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న క్షతగాత్రులను కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్

శనివారం నాడు ఢిల్లీ పర్యటన నుండి నేరుగా ఖమ్మంలోని పలు హాస్పిటల్స్ కి వెళ్లి పరామర్శించి, వారి ప్రస్తుత పరిస్థితి మరియు వారికి జరుగుతున్న వైద్యం గురించి ఆరా తీసారు. ప్రమాద తీవ్రత అధికంగా ఉన్నవారిని మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులకు కోరారు. ఆదివారం నాడు జరిగిన క్షతగాత్రుల న్యాయ సమీక్షలలో పాల్గొన్నారు. మృతురాలి కుటుంబానికి, క్షతగాత్రులందరికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని, అన్ని విధాలుగా వారి కుటుంబాలను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

# గ్రామాల్లో క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించాలి

- **సదిశ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ నవీన్ రెడ్డి**
- **యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు బందారపు అజయ్ కుమార్ గౌడ్**



చొప్పదండి/ కరీంనగర్,ఫిబ్రవరి 03 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలం రేవల్లి గ్రామంలో నిర్వహించిన షటిల్ క్రీడా పోటీల్లో ఎన్ ప్రవీణ్- ఎం విజయ్ టీం మొదటి విజేతగా నిలిచారు.ఎస్ వినయ్- సిహెచ్ వినయ్ ద్వితీయ విజేతగా నిలిచారు.కే కుమార్- కే అశోక్ తృతీయ విజేతగా నిలిచారు. జూనియర్ విభాగంలో కే రాఘవ- కె శివ సాయి విజేతగా నిలిచారు ఇట్టి బహుమతులను సదిశ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ నవీన్ రెడ్డి, యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు బంధారపు అజయ్ కుమార్, ఆనందం బిల్లాడ్ అశోక్ రెడ్డి చేతుల మీదుగా అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోఉన్న యువత సెల్ ఫోన్లకు, మధ్యానికి బానిసలై కాలాన్ని వృధా చేస్తున్నారని ఇలాంటి క్రీడలు అలాంటి వారికి చాలా ఉపయోగపడతాయని గ్రామాల్లోని యువత పెదదారి పట్టకుండా ఉండాలంటే ఇలాంటి గ్రామీణ క్రీడలు తప్పకుండా ముందుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులు కుమార్,అశోక్ లను అతిథులు అభినందించారు.ఇలాంటి కార్యక్రమాలు ముమ్మందు మండల స్థాయిలో నిర్వహించాలని కోరుకున్నారు. ఎంత పెద్ద కార్యక్రమం నిర్వహించిన సదిశ ఫౌండేషన్ తరపున సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సదిశ ఫౌండేషన్ ఫౌండర్ గోవర్ధన్ రెడ్డి కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ పోటీలకు అనూహ్యంగా స్పందన వచ్చి 18 టీములు ఆడడం సంతోషకరమని, భవిష్యత్తులో దీన్ని కొనసాగిస్తామని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సదిశ సభ్యులు ప్రవీణ్, అంజయ్య, లక్ష్మణ్,చంద్రయ్య అఖిల్ కుమార్ లింగయ్య, గ్రామ ప్రజలు, గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాయల వెంకట శేషగిరి రావు విగ్రహా నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి తల్లాడ/ 3 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం మిట్టపల్లి సెంటర్ నందు తల్లాడ మాజీ ఎంపీపీ, గంగదేవిపాడు సొసైటీ మాజీ అధ్యక్షులు, ఖమ్మం డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ స్వర్గీయ రాయల వెంకట శేషగిరి రావు విగ్రహా నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య పాల్గొని విగ్రహా నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయల వెంకట శేషగిరి రావు సేవలను కొనియాడారు. అనంతరం వారి స్వగృహానికి వెళ్ళి కుటుంబ సభ్యులతో మాట్లడినారు.

ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మండల పార్టీ కార్యదర్శి దుగ్గి దేవర వెంకట్ లాల్, తల్లాడ టౌన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యకులు గరిడేపల్లి వెంకటేశ్వరావు, పార్టీ జోనల్ ఛైర్మెన్ లు దిరిశాల దాసురావు, కేతినేని చలపతి రావు, వైరా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, బద్దం కోటిరెడ్డి, వజ్రాల రామిరెడ్డి, మాజీ సర్పంచులు, ముద్వా మురళీ, కృష్ణార్జున రావు, శేఖర్ బాబు, శివారెడ్డి, వనిగండ్ల అశోక్, వరపర్ల ఉదయ్, సొసైటీ డెరైక్టర్ లు, మాజీ ఎంపీటీసీ ఆదూరి శ్రీను, బి ఆర్ ఎస్ బి .ఆర్.ఎస్ నాయకులు ముత్తరెడ్డి, పాపులు, రఘు , నారపోగు జమలయ్య, చల్లా వెంకటేశ్వరావు, మాగంటి నాగులు, పార్టీ యువజన నాయకులు చలపతి రెడ్డి, సంగసాని శ్రీను, పమ్మి కృష్ణారావు , బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, రాయల వెంకట శేషగిరి రావు గారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు



మద్నూర్ /ఫిబ్రవరి 03 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండలం హండే కెలుర్ లో వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే కాంతారావు పాల్గొన్నారు. సోమవారం రోజున హండే కెలుర్ మాజీ ఎంపీటీసి విజయ్ సోదరుడు కుమార్తె వివాహ కార్యక్రమంలో నూతన వధువు, వరుడికి ఎమ్మెల్యే కాంతారావు ఆశీర్వాదలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే కు మాజీ ఎంపీటీసీ విజయ్ కుటుంబ సభ్యులు శాలువా, పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కాంతారావు గ్రామస్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. పెళ్ళికి వచ్చిన వారితో కాంగ్రెస్ పార్టీ నాయకులతో మాట్లాడటం జరిగింది. జుక్కల్ నియోజక వర్గం కు విద్య హబ్ గా మార్చి పేద ప్రజల యొక్క బిడ్డలకు అన్ని రకాలుగా విద్య అందె విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. మద్నూర్ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల వారు ఒకే గొడుగు కింద విద్య అబ్యాసం కల్పించే విధంగా ( ఇంటిగ్రేడ్ ) రెడిడెన్సియల్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర సరిహద్దు ఉమ్మడి మండలాలు మద్నూర్, డో%శీ%గ్లీ మండలాల విద్యార్థులతో పాటు జుక్కల్ మండలాల విద్యార్థులు ఉన్నత విద్య మద్నూర్ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్య అర్జించే విధంగా క్లాసులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర సరిహద్దు మండలాల అభివృద్ధి పై ప్రత్యక దృష్టి పెట్టి నియోజక వర్గం అభివృద్ధి లో అన్ని వర్గాల వారి యొక్క ఆశీర్వాదం తో భాగస్వామ్యం కావడం జరుగుతుందని తెలిపారు. పెండ్లి వేడుకల్లో ఎమ్మెల్యే కాంతారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దరస్వర్ సాయిలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకుడు రమేష్ దేశాయి, తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ఒకచోట చేరి ఆప్యాయంగా పలకరించుకున్న 2002 2003 సంవత్సర విద్యార్థులు**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 03 / అక్షరం న్యూస్ :

ఏరా మిత్రమా ఎలా ఉన్నావ్..? ఎంతకాలం అయింది రా నిన్ను చూసి.. చాలా మారిపోయావు రా నువ్వు.. ఏం చేస్తున్నావ్.. ఇప్పుడు ఎక్కడ ఉంటున్నావు.. అంతా బాగున్నారా అంటూ పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా పలకరించుకున్నారు. మణికొండ ప్రభుత్వ పాఠశాలలో 2002 2003 సంవత్సరం 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సమ్మేళన కార్యక్రమాన్ని మణికొండలోని ఏకే ఫంక్షన్ హాల్ లో నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు తరలివచ్చి నాటి స్నేహితులు మిత్రులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. నాడు తరగతి గదిలో ఆడుకున్న ఆటలు మాట్లాడుకున్న మాటలు సరదా జ్ఞాపకాలను గుర్తు చేసుకొని నాటి రోజులను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూర్వ ఉపాధ్యాయులు ఎండి ఫసియుద్దిన్, యాదగిరి, కమల్ సింగ్, ప్రభావతి, శ్రీదేవి, అనిత, శైలజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థులు అంతా ఒక చోటికి చేరడం సంతోషంగా ఉందని అన్నారు. పాఠశాలలో చదువుకున్న రోజుల్లో ఎన్నో బాధలు, సంతోషాలు, ఆప్యాయతలు, అనురాగాలు ఉండేవని అన్నారు. పదవ తరగతి పూర్తయిన తర్వాత ఎవరి జీవితం వైపు వారు అడుగులు వేస్తూ ముందుకు సాగారని గుర్తు చేసుకున్నారు. సుమారు 22 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఒక్కచోట చేరడంతో అంతా చిన్న పిల్లలుగా మారిపోయారు. ఈ కార్యక్రమంలో 2002 -2003 పూర్వ విద్యార్థులు నవీన్ కుమార్, శ్రీను, సంతోష్, రాఘవేందర్, పద్మారావు, దేవేందర్, రాజు, నర్సింగ్, శ్రీనాథ్, శ్రీకాంత్, కృష్ణ రమేష్, అనంతరావు, ప్రదీప్ రెడ్డి, శివరాజ్, కుమార్, ఆనంద్, అర్జున్, స్వప్న, విజయలక్ష్మి, సరిత, రాధిక, శోభ, సౌందర్య, విజయనిర్మల, దీప, వీరమణి, రజిని, మాధవి, నాగరాణి, నవనీత తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కేసులు



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 03 / అక్షరం న్యూస్ :

రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడిపితే చర్యలు తప్పవని రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని అజీజ్ నగర్ చౌరస్తా, గండిపేట్ చౌరస్తా, లలో పోలీసులు ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించారు. ఈ డ్రైవ్ లో మైనర్ డ్రైవింగ్, వితౌట్ లైసెన్స్, డ్రైవింగ్ కేసులు ఇతర నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడిపే వారిపై కేసులను నమోదు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు మాట్లాడుతూ.. నిబంధనలకు వ్యతిరేకంగా వాహనాలను నడిపితే చర్యలు తప్పమన్నారు. ఈ మేరకు మైనర్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని సూచించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వవలసిందే: ఆర్జేసి కృష్ణ..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్)

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వవలసిందేనని బిసి సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ అన్నారు.సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో జరిగిన బీసీ కులస్తుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన కుల గణన లో బీసీ లు 56 శాతం పైగా గతంలో మాట ఇచ్చిన ప్రకారం 42శాతం రిజర్వేషన్ ఇచ్చి ఎన్నికలు జరపాలని కోరారు.అనంతరం కురాకుల నాగభూషణం మట్లాడుతూ ఈ సమాజంలో ఇంకా బీసీ ల పట్ల వివక్ష కొనసాగుతుందని, కులగణన ప్రకారం,కులాల నిష్పత్తి ప్రకారం వారికి రిజర్వేషన్ ఇవ్వాలని కోరారు.బొమ్మా రాజేశ్వర రావు మాట్లాడుతూ రాజకీయాల్లో,వ్యాపారాల్లో అన్ని రంగాల్లో కూడా బీసీల పట్ల చిన్న చూపు తగదని, అన్ని పార్టీలు బిసిలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు.బీసీ నాయకులు కత్తి నెహ్రూ మాట్లాడుతూ 13 శాతం వున్న అగ్ర కులాల్లో ఆర్థికంగా వెనక బడిన వారికి 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడం దారుణమని, వెంటనే ఈ.డబ్ల్యూ.ఎస్.రిజర్వేషన్ ను తొలగించాలని కోరారు.కూరపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఖమ్మం లో బీసీ గర్జన దిశగా అన్ని బీసీ సంఘాలను సంసిద్ధత చేయాలనికోరారు. అనంతరం నాయకులందరూ అన్ని పార్టీలను,కుల సంఘాలను పిలిచి 42 శాతం రిజర్వేషన్ సాధించేందుకు విస్తృత స్థాయిలో రౌండ్ టేబుల్ సమావేశం జరపాలని అనంతరం వివిధ కులసంఘాలతో సమావేశం జరపాలని నిర్ణయించారు...

# ఆహారంలో పోషణకు ప్రాధాన్యత ఇవ్వాలి మాజీ కౌన్సిలర్ ఉషారాణి



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 03 / అక్షరం న్యూస్ : ఆహారంలో పోషణకు ప్రాధాన్యత ఇవ్వాలని మాజీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. ఎవర్నార్త్ మద్దతుతో, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో గండిపేట్ మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పరిరక్షణను మెరుగుపరిచేందుకు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ.. ఆరోగ్యం, పోషణ అవగాహన పెంచేందుకు పోషణ కమ్యూనిటీ ఈవెంట్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, అంగన్‌వాడీ కార్మికులు, ఉపాధ్యాయులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

ఈ వెంట్‌లో ఏడు ఆహార సమూహాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడంతో పాటు, ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలు, వంట ప్రదర్శనలు మరియు ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించబడ్డాయి. గర్భిణీలు, లాక్టేటింగ్ తల్లులు, పిల్లలు ఆరోగ్యంగా పెరగడం కోసం సరైన ఆహారం తీసుకోవడం ఎంత ముఖ్యమో ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ఎవర్నార్త్ మద్దతుతో, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో గండిపేట్ మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పరిరక్షణను మెరుగుపరిచే ప్రయత్నాల్లో భాగంగా నిర్వహించారు.

# హనుమాన్ దేవాలయంలో నూతన కళ్యాణ మండప పనులను పరిశీలించిన తోకల శ్రీనివాస్ రెడ్డి

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 03 / అక్షరం న్యూస్ :

మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో నిర్మిస్తున్న కల్యాణ మండప పనులను ఆయన జీహెచ్ ఎంసీ అధికారులతో కలిసి రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రూ.35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న కళ్యాణ మండపం పనులలో ఎలాంటి నాణ్యత లోపాలు లేకుండా పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో నిర్ణీత సమయంలో రూపుదిద్దుకుందని అన్నారు. ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని, పేద మధ్య తరగతి, ప్రజలకు, అందరికీ కళ్యాణాలు చేసుకునే విధంగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని తెలిపారు. ప్రహరీ గోడ, మరమ్మత్తు పనులు, సుందరీకరణ పనులపై దృష్టి సారించాలని తెలియజేశారు. ఇంత మంచి కార్యక్రమాన్ని చేపడుతున్న సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ ను ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు అక్కెం కృష్ణ, రావుల భాస్కర్, చిన్న జంగయ్య, దాసు, అనిల్ ముదిరాజ్, సురేందర్ ముదిరాజ్, పాండు యాదవ్, నవారు మురళి,నరసింహా శర్మ,రఘు,టి.చిన్న,ఉడుత లక్ష్మి,నాగమణి,ఏ.శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు..

- హెల్త్ కార్డులు, అక్రిడేషన్ సమస్యలకు త్వరలోనే పరిష్కారం..
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కూసుమంచిలో పాలేరు నియోజక వర్గ మీడియా మిత్రుల ఆత్మీయ సమావేశం..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్)

కూసుమంచి : అర్హులైన ప్రతీ జర్నలిస్టు కి ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇళ్ల స్థలం మంజూరు చేయించడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి లోని విజయరామ ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగిన పాలేరు నియోజక వర్గ మీడియా మిత్రుల సమావేశంలో మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.... ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను తమ ప్రభుత్వంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం జర్నలిస్టు ఇండ్ల సొసైటీ సమస్య సుప్రీం కోర్టు పరిధిలో ఉందని పేర్కొన్నారు. అయినప్పటికీ న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే ప్రక్రియ గురించి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. అతి త్వరలోనే వారి సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా అక్రిడేషన్, హెల్త్ కార్డుల మంజూరు జాప్యం, అమలులో తలెత్తుతున్న లోపాలను సవరిస్తామని తెలిపారు. అలాగే మీడియా మిత్రుల విజ్ఞప్తి మేరకు కూసుమంచి కేంద్రంలో మీడియా హౌజ్ కానీ ప్రెస్ క్లబ్ కానీ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇవి కాకుండా ఇంకా ఏవైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని జర్నలిస్టులకు సూచించారు. తన పరిధిలో ఉన్న సాధ్యమైన , న్యాయమైన కోరికలన్నీ పరిష్కరిస్తానని మంత్రి పొంగులేటి వారికి హామీ ఇచ్చారు.

## మాజీ ఎంపీటీసీ రుద్రాక్ష బ్రహ్మాం కి ఎమ్మెల్యే సండ్ర పరామర్శ..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి రుద్రాక్ష బ్రహ్మాం ఇటీవలే హార్ట్ సర్జరీ విజయవాడలోని వై.వీ. రావు హాస్పిటల్ నందు సర్జరీ చేయించుకుని ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వారి స్వగ్రామానికి వచ్చి పరామర్శించారు. ఈ సందర్భంగా సండ్ర ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, దుగ్గిదేవర వెంకట లాల్, పట్టణ అధ్యక్షులు జివిఆర్, బద్దం కోటిరెడ్డి, కేతినేని చలపతిరావు, తడికిమళ్ల రవి, మేడ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం గ్రామంలో డిజిటల్ క్రాఫ్ట్ బుకింగ్ విధానాన్ని పంటలు నేరుగా వెదజల్లే పద్ధతి ని పరిశీలించిన జిల్లా అధికారి ధనసరి పుల్లయ్య



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి వైరా/3 (అక్షరంన్యూస్)

వైరా మండలం సోమవరంలో డిజిటల్ క్రాఫ్ట్ బుకింగ్ విధానాన్ని పంటలు నేరుగా వెదజల్లే పద్ధతి ని జిల్లా అధికారి ధనసరి పుల్లయ్య పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా క్షేత్రస్థాయిలో డిజిటల్ క్రాఫ్ట్ బుకింగ్ అమలు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ఈ విధానం వల్ల రైతులకు పంట నమోదు కార్యక్రమం ఉపయోగకరంగా ఉంటుందని, అంతే కాక పంటలు కొనుగోలు చేసేటప్పుడు రైతులకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఉపయోగ పడుతుంది. రై తులు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. అనంతరం రైతులతో కలిసి వరి పంట లో నేరుగా వెదజల్లే పద్ధతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైరా సహాయ వ్యవసాయ సంచాలకు లు తుమ్మలపల్లి కరుణశ్రీ, మండల వ్యవసాయ శాఖ అధికారి మయాన్ మంజు ఖాన్, ఏఈ ఓ లు రైతులు కొల్లి శ్రీనివాసరావు, కొల్లి నరసింహారావు, గొల్లపూడి వెంకటేశ్వర్లు, జవ్వాజి జయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ పాఠశాల పథకంలో భాగంగా విద్యార్థులను అర్బన్ పార్క్ ఫీల్డ్ విజిట్

జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్,
జిల్లా అకాడ మిక్ మానిటరింగ్అధికారి రవి కుమార్




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/వైరా 3 అక్షరంన్యూస్

వైరా మండల పరిధిలోని రెబ్బవరం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఖమ్మంలోని వెలుగుమట్ల అర్బన్ పార్కు ను సందర్శించారు . పీఎం శ్రీ పాఠశాల పథకంలో భాగంగా విద్యార్థులను అర్బన్ పార్క్ ఫీల్డ్ విజిట్ కు తీసుకురావడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్, జిల్లా అకాడ మిక్ మానిటరింగ్ అధికారి రవి కుమార్ తెలిపారు. అర్బన్ పార్క్ సందర్శన సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ , జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి రవికుమార్ , ఫారెస్ట్ అధికారులు విద్యార్థులకి అడవుల పెంపకం, వైల్డ్ లైఫ్ మొదలగు విషయాలపై అవగాహన కల్పించారు.

విద్యార్థులు అర్బన్ పార్క్ నందలి వివిధ రకాల ఔషధ మరియు ఇతర మొక్కల ప్రాధాన్యతను తెలుసుకోవడం తోపాటు ఫారెస్ట్ లో ఉన్నటువంటి అన్ని రకాల మొక్కలు మరియు వాటి విశిష్టత,జంతువుల జీవన విధానం, అడవులను పెంచడం వలన కలిగేటటువంటి లాభాలు, ప్రస్తుత అభివృద్ధి చెందుతున్న పరిస్థితులకు అనుగుణంగా అడవులను ఎలా పెంచాలి, ఉన్న అడవులను ఎలా పరిరక్షించుకోవాలి అని, మనిషి యొక్క మనుగడకు ఆక్సిజన్ అవసరమని దానిని మెరుగుపరచడానికి మొక్కలను పెంచడం ఎంతో ముఖ్యమని విద్యార్థులు నేర్చుకోవడం జరిగిందని తెలిపారు. అట్లాగే అడవుల్లో ఉండేటువంటి జంతు సంపదను కూడా కాపాడుకోవాలని ఎకో బయోలాజికల్ బ్యాలెన్స్ వలన మానవ మనుగడ ఎక్కువ కాలం ఉంటుందని, అందుకు పాటుపడతామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైరా మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వెంకట్రావు ,కిరణ్ , శ్రీనివాసులు , దొడ్డా వరప్రసాద్ ,వేదన , సరస్వతి , నరసింహారావు , పిడి చంద్రశేఖర్ , ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీడీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డికి మంత్రి పొంగులేటి అభినందన..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్)

ఖమ్మం : కూసుమంచి మండలం ఈశ్వరమదారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు యరబోలు సూర్యనారాయణ రెడ్డి కి కేన్ డెవలప్మెంట్ కౌన్సిల్ చైర్మన్ పదవి రావడం పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు. సోమవారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో శాలువాతో సత్కరించారు. పదవికి తగిన న్యాయం చేయాలని ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డికి మంత్రి సూచించారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు..

- హెల్త్ కార్డులు, అక్రిడేషన్ సమస్యలకు త్వరలోనే పరిష్కారం..
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కూసుమంచిలో పాలేరు నియోజక వర్గ మీడియా మిత్రుల ఆత్మీయ సమావేశం..




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్)

కూసుమంచి : అర్హులైన ప్రతీ జర్నలిస్టు కి ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇళ్ల స్థలం మంజూరు చేయించడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి లోని విజయరామ ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగిన పాలేరు నియోజక వర్గ మీడియా మిత్రుల సమావేశంలో మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.... ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను తమ ప్రభుత్వంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం జర్నలిస్టు ఇండ్ల సొసైటీ సమస్య సుప్రీం కోర్టు పరిధిలో ఉందని పేర్కొన్నారు. అయినప్పటికీ న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే ప్రక్రియ గురించి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. అతి త్వరలోనే వారి సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా అక్రిడేషన్, హెల్త్ కార్డుల మంజూరు జాప్యం, అమలులో తలెత్తుతున్న లోపాలను సవరిస్తామని తెలిపారు. అలాగే మీడియా మిత్రుల విజ్ఞప్తి మేరకు కూసుమంచి కేంద్రంలో మీడియా హౌజ్ కానీ ప్రెస్ క్లబ్ కానీ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇవి కాకుండా ఇంకా ఏవైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని జర్నలిస్టులకు సూచించారు. తన పరిధిలో ఉన్న సాధ్యమైన , న్యాయమైన కోరికలన్నీ పరిష్కరిస్తానని మంత్రి పొంగులేటి వారికి హామీ ఇచ్చారు.

## ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమం విజయవంతం.... 53 మంది బాలకార్మికులకు విముక్తి ..

**పోలీస్ కమిషనర్**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్)

ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారని

పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. ఈ ఏడాది జనవరి 1 నుంచి 31 వరకు నిర్వహించిన కార్యక్రమంలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధి లో 53 మంది బాల బాలికలను గుర్తించి విముక్తి కలిగించినట్లు తెలిపారు. బాలురు-44, బాలికలు 04 మొత్తం మంది 53 మంది వున్నారని అన్నారు. ఇందులో ఇతర రాష్ట్రాలకు చెందిన వారు16 మంది, తెలంగాణ రాష్ట్రానికి చెందిన 37 మంది వున్నట్లు తెలిపారు. 02 కేసు నమోదు కాగా 44 బాలకార్మికులని వారి తల్లిదండ్రులకు అప్పగించారని, మరో 09 మందిని రెస్క్యూ హెూమ్ కు తరలించారని తెలిపారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కో సం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామన్నారు. ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయినా బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కాల్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని అభినందించారు.

## 42 పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులను అభినందించిన పోలీస్ కమిషనర్...




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 3 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర 3వ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 లో 42 పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. కరీంనగర్‌లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జనవరి 28 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు జరిగిన క్రీడాపోటీల్లో 29 క్రీడాంశాలకు 20 పోలీస్ జోన్‌ల నుంచి సుమారు 2400 క్రీడాకారులు పోటీలలో పాల్గొన్నారు. కరీంనగర్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోని 12 వేదికల ద్వారా ఈ క్రీడాపోటీలను నిర్వహించారు. కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, హ్యాండ్ బాల్, రెజ్లింగ్, షటిల్, బ్యాడ్మింటన్, జూడో, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, షటిల్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్ తదితర పోటీలు పతకాలు సాధించారు. ఓవరల్ చాంపియన్ షిప్ మూడవ స్దానంలో భద్రాద్రి జోన్ నిలిచింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...ఇదే క్రీడస్ఫూర్తిలో జాతీయ స్దాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో పతకాలు సాధించాలి అకాంక్షించారు. పోలీసు ఉద్యోగమనేది ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, ఒత్తిడిని అధిగమించేందుకు ఇలాంటి క్రీడలు దోహదం చేస్తాయన్నారు. మహిళా ఉద్యోగులు సైతం రాష్ట్ర పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని పతకాలు సాధించారని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, విజయబాబు, ఏసీపీ (ఏఆర్) నర్సయ్య, సుశీల్ సింగ్ పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609